teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151
తీన్మార్
నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక



teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్‌గా సరిత

దేశంలోని ఎంతోమంది మహిళలకు ఆదర్శం

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ


02

ములుగు | సంపుటి : 04 | సంచిక : 18 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 20 జూన్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## రాగల మూడురోజులు వర్షాలు

గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురుగాలులు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి


02

## ఐదు ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా నిధులు రిలీజ్

రూ.1189.43 కోట్లు జారీ

4 లక్షల 43 వేల మంది రైతుల ఖాతాలో డబ్బులు జమ


02

## రాష్ట్ర ప్రయోజనాలకు బనకచర్ల ప్రాజెక్టు విరుద్ధం

బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలి

జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, జూన్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు ప్రీ - ఫీజిబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ -1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్

మిగతా 2 లో





# దడ పుట్టిస్తున్న విమాన ప్రమాదాలు

అహ్మదాబాద్‌లో ప్రమాదం మరువక ముందే ఉత్తరాఖండ్‌లో హెలికాప్టర్ ప్రమాదం

తాజాగా తిరుపతికి బయలు దేరిన స్పైస్ జెట్ లో సాంకేతిక లోపం

తిరుపతి వెళ్లాల్సిన ఫ్లైట్ శంషాబాద్‌కు రావడంతో ఆందోళన వ్యక్తం


02

విమాన ప్రమాదాలు ప్రయాణికులకు దడ పుట్టిస్తున్నాయి. విమానాల్లో ప్రయాణించాలంటే భయపడిపోతున్నారు. అత్యవసర పనులపై తొందరగా గమ్య స్థానాలకు చేరుకోవాలనుకునే వారికి రోజుల వ్యవధిలోనే జరిగిన వరుస ప్రమాదాలు వణుకు పుట్టిస్తున్నాయి.

## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయ్

రాష్ట్ర భాషలపై వివాదాల నేపథ్యంలో అమిత్ షా సంచలన వ్యాఖ్యలు



.. వివరాలు 2లో

## సోషల్ మీడియాపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ నిఘా

సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖా గోయల్ ప్రకటన

పలువురిని అరెస్ట్ చేసిన సైబర్ సెక్యూరిటీ పోలీసులు



.. వివరాలు 2లో

## కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం ప్రాజెక్ట్ జరగలేదు

సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడటం కరెక్ట్ కాదు

సీఎం రేవంత్ వ్యాఖ్యలకు ఎంపీ ఈటల రాజేందర్ కౌంటర్


02


02

## వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

ఈ రంగంలో టెక్నాలజీ వాడకంపై రాష్ట్ర సర్కార్ ఫోకస్

ఏఐ వినియోగంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి

## త్వరలో ఆర్టీసీలోని ప్రయాణికులకు వై-ఫై సౌకర్యం

బస్సుల్లో సాంకేతికను పెంచే అంశంపై ఆర్టీసీ దృష్టి

ఆర్టీసీకి ప్రతిపాదనలు అందజేసిన ఓ ప్రైవేటు సంస్థ




హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ సంక్షేమంలో ముందుకు వెళ్తున్న తెలంగాణ సర్కార్.. తాజాగా బస్సుల్లో సాంకేతికను పెంచే అంశంపై దృష్టి

మిగతా 2 లో

## బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



కింద ఉన్న ఏపీ నీళ్లు వాడుకుంటే తప్పేంటి

సముద్రంలో కలిసే నీళ్లు వాడుకుంటామంటే అభ్యంతరాలా..?

.. వివరాలు 2లో

## రేవంత్‌రెడ్డిలో విషయం తక్కువ విషం ఎక్కువ

సీఎంకు బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్ ప్రాజెక్టుల మీద లేదు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డిలో విషయం తక్కువ విషం ఎక్కువ మండిపడ్డారు. సీఎంకు బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్ ప్రాజెక్టుల మీద లేదని ఎద్దేవా చేశారు. పీపీటీ పెట్టి మరీ రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు తమ అజ్ఞానాన్ని బయట పెట్టి పరువు తీసుకున్నారని అన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడగటం ఏంటని

మిగతా 2 లో



## హైకోర్టును ఆశ్రయించిన బీజేపీ నేత బండి సంజయ్

నాలుగు కేసులు కొట్టేయాలని క్వాష్ పిటిషన్లు దాఖలు



హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ బీజేపీ కీలక నేత బండి సంజయ్ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన నాలుగు కేసులు కొట్టేయాలని

మిగతా 2 లో



ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్

## పోలీసులు కీలక నిర్ణయం

ప్రభాకర్ రావు రిలీఫ్‌ను రద్దు చేయాలనే యోచనలు ఉన్నట్లు సమాచారం

పూర్తి సహకారం లభించడంలేదని సిట్ అభిప్రాయం

02

# దడ పుట్టిస్తున్న విమాన ప్రమాదాలు

హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): విమాన ప్రమాదాలు ప్రయాణికులకు దడ పుట్టిస్తున్నాయి. విమానాల్లో ప్రయాణించాలంటే భయపడిపోతున్నారు. అత్యవసర పనులపై తొందరగా గమ్య స్థానాలకు చేరుకోవాలనుకునే వారికి రోజుల వ్యవధిలోనే జరిగిన వరుస ప్రమాదాలు వణుకు పుట్టిస్తున్నాయి. అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరిగి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన మరువక ముందే ఉత్తరాఖండ్‌లో హెలికాప్టర్ కూలిపోయి ఏడుగురు దుర్మరణం చెందారు. ఇప్పుడు తాజాగా హైదరాబాద్ నుంచి తిరుపతికి బయలు దేరిన స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. హైదరాబాద్ నుంచి గురువారం ఉదయం తిరుపతికి




బయలుదేరిన స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. వెంటనే అప్రమత్తమైన పైలట్ సాంకేతిక లోపాన్ని గుర్తించారు. మరో 10 నిమిషాల్లో తిరుపతిలో ల్యాండ్ కావాల్సిన విమానం తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు కు మళ్లించారు. దీంతో తిరుపతి వెళ్లాల్సిన ప్రయాణికులు తిరిగి శంషాబాద్‌కు రావడంతో ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ప్రత్యామ్నాయ ఫ్లైట్‌ను ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేశారు.

## కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం ప్రాజెక్ట్ జరగలేదు

హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. గురువారం ఈటల మీడియాతో మాట్లాడారు. కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం కరెక్ట్ కాదు. కేబినెట్ ఆమోదానికి సంబంధించిన ఆధారాలు అన్నీ ఇస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి బట్టకాల్చి మీదేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన ప్రతీ కేబినెట్ సమావేశంలో మంత్రులు తీసుకున్న నిర్ణయాలపై చర్చ చేసేవారని గుర్తుచేశారు. ఇది నిజం కాదని నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమని ప్రకటించారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలని సూచించారు. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకాల కోసం సాగింది. నేను జైళ్లకు పోయాను. నా రక్తం చిందించా. పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది. ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా?. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులు నిర్మించతలపెట్టారు. కానీ పూర్తి చేయలేదు' అని ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. కాళేశ్వరం కమిషన్ విచారణ త్వరగా పూర్తిచేయాలి. అవినీతి నిగ్గు తేల్చాలి. లేకపోతే విచారణను సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయ్

న్యూ ఢిల్లీ, జూన్ 19 (తీన్మార్ న్యూస్): దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో భాషలపై వివాదాలు ఉత్పన్నమవుతోన్న వేళ కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన ఢిల్లీలో ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ గురువారం ఇంగ్లీషులో మాట్లాడేవారు త్వరలోనే సిగ్గుపడే రోజులు వస్తాయని కామెంట్ చేశారు. స్థానిక భాషలకు కేంద్ర బిందువు భారతదేశమని, విదేశీ భాషల కంటే వాటికే ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ భాషలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ఆభరణాలను అని తాను విశ్వసిస్తానని తెలిపారు. మాతృభాషను మాట్లాడని వారు ఎప్పటికీ పరిపూర్ణమైన భారతీయులు కాలేరని వ్యాఖ్యానించారు. దేశ వ్యాప్తంగా భారతదేశ భాషా వారసత్వాన్ని తిరిగి సొంతం చేసుకునేందుకు అందురూ కలిసికట్టుగా ప్రయత్నం చేయాలని సూచించారు. మన దేశం, మన సంస్కృతి, మన చరిత్ర, మన ఆధ్యాత్మికతను అర్థం చేసుకోవడానికి ఏ విదేశీ భాష సరితూగదని అమిత్ షా అన్నారు.

## సోషల్ మీడియాపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ నిఘా

హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): ఇకపై సోషల్ మీడియాపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ పూర్తి నిఘా ఉంటుందని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖా గోయల్ ప్రకటించారు. నేడు చైల్డ్ పోర్న్ వీడియోలు డౌన్లోడ్ చేసి సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తున్న పలువురిని గురువారం సైబర్ సెక్యూరిటీ పోలీసులు అరెస్ట్ చేశారు. క్రైమ్ పోలీస్ తో కలిసి సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్లో చైల్డ్ పోర్న్ వీడియోలు అప్లోడ్ చేస్తున్న కరీంనగర్, జగిత్యాల, వరంగల్, హైదరాబాద్ కు చెందిన 15 మందిని అరెస్ట్ చేసినట్టు శిఖా గోయల్ తెలిపారు. ఈ నిందితులకు మరో 34 కేసుల్లో సంబంధం ఉందని, వీరంతా 19 నుంచి 50 ఏళ్ల లోపు వారేనని కొంతమంది ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా ఉన్నట్టు పేర్కొన్నారు. ఇకపై తెలంగాణలో సోషల్ మీడియాపై సైబర్ సెక్యూరిటీ పూర్తి దృష్టి పెడుతుందని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీజీ శిఖా గోయల్ హెచ్చరించారు.

## త్వరలో ఆర్టీసీలోని ప్రయాణికులకు వై-ఫై సౌకర్యం

మొదటి పేజీ తరువాయి

పెట్టింది. త్వరలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి వై-ఫై సౌకర్యం అందుబాటులోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. బస్సుల్లో ఇంటర్నెట్ సేవలు అందించడంపై ఇటీవల ఢిల్లీకి చెందిన ఓ ప్రైవేటు సంస్థ ఆర్టీసీకి ప్రతిపాదనలు అందజేసింది. ఈ ప్రతిపాదనలపై ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరాలను అందించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా బస్సులు, బస్టాండ్లు, రవాణాశాఖ కార్యాలయాల్లో వై-ఫై సదుపాయాలను అందించాలని ప్రైవేటు సంస్థ ప్రతిపాదించింది. ఇది సాధారణ ఇంటర్నెట్ యాక్సెస్ కాకుండా.. ముందుగా సెలక్ట్ చేసిన లు, సాంగ్స్ వంటి కంటెంట్‌ను ప్యాసింజర్స్ తమ మొబైళ్లలో చూసేలా ఏర్పాటు చేస్తామని పేర్కొంది. వై-ఫై ద్వారా అందించే కంటెంట్ మధ్య అడ్వర్టైజ్‌మెంట్స్ కూడా వస్తాయి. ఈ ప్రకటనల ద్వారా ప్రైవేటు సంస్థకు ఆదాయం సమకూరుతుందని.. అందులో భాగస్వామ్యంతో ఆర్టీసీకి కూడా ఆర్థిక ప్రయోజనం ఉంటుందని ఆర్టీసీ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రతిపాదనలపై మరింత స్పష్టత కోసం త్వరలో ఆ సంస్థ, ఆర్టీసీ మధ్య మరో మీటింగ్ జరగనుంది. ఆ సమావేశం అనంతరం ప్రాజెక్ట్ అమలుకు సంబంధించిన పూర్తి కార్యచరణ రూపొందిస్తారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం మరింత సౌకర్యవంతం అవుతుందని.. ప్రయాణికులు తక్కువ ధరలో వినోదాన్ని ఆస్వాదించగలరని భావిస్తున్నారు.




## రాష్ట్ర ప్రయోజనాలకు బనకచర్ల ప్రాజెక్టు విరుద్ధం


మొదటి పేజీ తరువాయి

పునర్విభజన చట్టం - 2014 లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఫిర్యాదు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఢిల్లీలో శ్రమశక్తి భవన్‌లో కేంద్రమంత్రి పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. బనకచర్లపై అభ్యంతరాలతో పాటు నీటి వాటాలకు సంబంధించి అనేక అంశాలను కేంద్ర మంత్రికి వివరించారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయ. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోంది. జీడబ్ల్యూడీటీ - 1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలి. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోంది. ఏ నిబంధనలు పాటించకుండా వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలి. సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టింది. GWDT -1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసింది. పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోంది. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉంది. జాతీయ ప్రాజెక్టు పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలి. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తే పోలవరం - బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చి ఇచ్చంపల్లి - నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధం. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలి. తెలంగాణ ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోం. అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్య పూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తాం. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం. అని వివరించారు. 1500 టీఎంసీలపై వినియోగానికి అనుమతులు ఇవ్వండి.

తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని, ఆ తర్వాత ఏపీ చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. పాలమూరు - రంగారెడ్డి, సమ్మక్క- సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలి. గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలి. అని కోరారు. తెలంగాణ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సమావేశం అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాకు తెలిపారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి చెప్పారని, త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని మంత్రి వివరించారు. కేంద్ర మంత్రితో జరిగిన సమావేశంలో ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): వ్యవసాయ రంగంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకు రాబోతుంది. ఈ రంగంలో టెక్నాలజీ వాడకంపై సర్కార్ ఫోకస్ పెట్టింది. వ్యవసాయ రంగంలో ఏఐ "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్" వినియోగంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ మేరకు గురువారం నెదర్లాండ్ కంపెనీ ఏఆర్ఐక్యూటీ ప్రతినిధులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో సమావేశం నిర్వహించారు. తమ సంస్థ ద్వారా రైతులకు ఒకేసారి సమాచారాన్ని అందించడం, రైతుల ఫిర్యాదులకు ఏఐ



ఆధారంగా తక్షణ సూచనలు ఇవ్వడం వంటి సౌకర్యాలు కల్పిస్తామని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. పంటలపై వచ్చే చీడపీడలను మొబైల్ కెమెరా ద్వారా స్కాన్ చేసి గుర్తించే టెక్నాలజీని తీసుకొస్తామని నెదర్లాండ్ కంపెనీ ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. కాగా, లేటెస్ట్ టెక్నాలజీ అయిన ఏఐ ఇతర రంగాల మాదిరిగానే వ్యవసాయరంగంలో కూడా మెరుగైన ఫలితాలను అందిస్తుందన్న అంచనాలున్నాయి. ఏఐ (కృత్రిమ మేధస్సు) వాడకం వ్యవసాయ రంగంలో సమస్యలకు పలు రకాల మార్గాలను సూచిస్తోందని, పంట దిగుబడులు పెంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## హైకోర్టును ఆశ్రయించిన బీజేపీ నేత బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి



గురువారం క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మరోవైపు ఇటీవలే ఓ కేసులో బండి సంజయ్‌కు హైకోర్టులో ఊరట కలిగింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై నమోదైన కేసును న్యాయస్థానం కొట్టివేసింది. 2021 నవంబర్ 15న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ర్యాలీ నిర్వహించారు. అనుమతి లేకుండా భారీ వాహనాలతో కాన్వాయ్ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా ఇటీవల హైకోర్టు కొట్టివేసింది. ఈ క్రమంలోనే మిగిలిన కేసులను కూడా కొట్టివేయాలని గురువారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ పోలీసులు కీలక నిర్ణయం

హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ పోలీసుల కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఈ కేసులో మూడు విడతలుగా మాజీ ఇంటెలిజెన్స్ అధికారితో పాటు ఓఎస్డీగా పనిచేసిన ప్రభాకర్ రావును విచారించిన సిట్, ఆయన నుంచి పూర్తి స్థాయిలో సహకారం లభించడంలేదని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలో ప్రభాకర్ రావుకు దక్కిన రిలీఫ్‌ను రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని సిట్ యోచిస్తోంది. ఇప్పటికే ఆయనపై విచారణలో ఎదురవుతున్న ఇబ్బందుల నేపథ్యంలో, విచారణను మరింత వేగవంతం చేయాలన్న ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకోవాలని నిర్ణయించిందని సమాచారం. ఇక మరోవైపు ప్రభాకర్ రావును కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు కూడా సిట్ సన్నాహాలు చేస్తోంది. దీనిలో భాగంగా నాంపల్లి కోర్టులో ప్రత్యేక పిటిషన్ వేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికే మూడు సార్లు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు, అనేక ప్రశ్నలకు తనకు తెలియదు అనే సమాధానాలు ఇస్తూ కీలక సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని అధికారులు భావిస్తున్నారు. విచారణలో ప్రభాకర్ రావు కొంతమంది సీనియర్ అధికారుల పేర్లను ప్రస్తావించడంతో, సిట్ ఇప్పటికే రివ్యూ కమిటీ సభ్యులైన డీజీపీ జితేందర్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్లను విచారించి, వారి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేసింది. ఈ వివరాలు ప్రభాకర్ విచారణలో కీలక ఆధారాలుగా ఉపయోగపడే అవకాశం ఉంది. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కీలక దశకు చేరిన వేళ, సిట్ తీసుకుంటున్న చర్యలపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## రాగల మూడురోజులు వర్షాలు

హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాగల మూడురోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ విభాగం పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని చెప్పింది.

శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డిలో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వివరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## ఐదు ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా నిధులు రిలీజ్

హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఐదు ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా నిధులు రిలీజ్ చేసింది ప్రభుత్వం. గురువారం రూ.1189.43 కోట్లు రిలీజ్ చేసింది. 4 లక్షల 43 వేల మంది రైతుల ఖాతాలో డబ్బులు జమచేసింది వ్యవసాయ శాఖ. ఇప్పటి వరకు ప్రభుత్వం జూన్ 16న రెండెకరాల్లోపు రైతులకు, జూన్ 17న మూడెకరాల్లోపు, జూన్ 18న నాలుగు ఎకరాల్లోపు జూన్ 19న ఐదు ఎకరాల్లోపు రైతు భరోసా నిధులు జమ చేసింది. విడతల వారీగా డబ్బులు రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఐదు విడుతల్లో ప్రభుత్వం 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6404.7 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక భూమి పరంగా చూసుకుంటే 106 లక్షల ఎకరాకు పంట సహాయం చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. మొత్తం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రిలీజ్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన సంగతి తెలిసిందే. ఎకరాలను చూడకుండా వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తామని అన్నారు.

## రేవంత్‌రెడ్డిలో విషయం తక్కువ విషం ఎక్కువ



ప్రశ్నించారు. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు బేసిన్‌ల గురించి తెలుసుకోవడమని అన్నారు. మాట్లాడితే నల్లమల నుంచి వచ్చాను. తొక్కుకుంటూ వచ్చాను. తోసుకుంటూ వచ్చాను అంటాడు. అసలు నల్లమల ఏ ప్రాంతంలో ఉందో ముందు తెలుసుకోవాలి. రేవంత్ నల్లమల బిడ్డ కాదు, వెకిలి మాటలు మాట్లాడే వెర్రిబిడ్డ' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల విషయంలో ప్రభుత్వం మొద్దునిద్ర పోతుంటే తామే తట్టి లేపామని గుర్తుచేశారు. తాను రెండుసార్లు ప్రెస్‌మీట్ పెట్టి బనకచర్ల గురించి మాట్లాడిన తర్వాత అప్పుడు ముఖ్యమంత్రికి సోయి వచ్చిందని విమర్శించారు. ఇకనైనా తీరు మార్చుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయకూడదు. అందరం కలిసి బనకచర్లకు అడ్డుకుందాం అని హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉంటే 'గోదావరిలో వెయ్యి, కృష్ణాలో 500 టీఎంసీలు ఇచ్చి ఎంతైనా తీసుకుపో అంటాడు. అది మీ అయ్యా జాగీరా. లేకపోతే నువ్వేమైనా రాజువా. నువ్వు ఎలా చెబుతావు. ఇది డెమొక్రటిక్ ప్రభుత్వం. స్టేట్ ఆఫ్ తెలంగాణ. హూ ఆర్ యూ టెల్ లైక్ దట్. మీ మూర[illegible]త్వం వల్ల రాష్ట్రం నష్టపోయే పరిస్థితులు వచ్చాయి. ఏదైనా విషయం మీద మాట్లాడే ముందు క్లియర్‌గా తెలుసుకో' అని సీఎం రేవంత్‌కు హరీష్ రావు సూచించారు. 'రేవంత్ రెడ్డిలో ఇంకా అడుక్కునే బుద్ధి పోలేదు అందుకే చంద్రబాబును అడుక్కుంటున్నాడు. భగవంతుడికి భక్తుడికి అనుసంధానం అంబికా దర్బార్ బత్తి. ఈరోజు చంద్రబాబు అనే భగవంతుడికి రేవంత్ అనే భక్తుడికి మధ్య ఉన్న అంబికా దర్బార్ బత్తి ఈ ఆదిత్యనాథ్' అని హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో, జూన్ 19 (తీన్మార్ న్యూస్): బనకచర్ల ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గోదావరిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. ఏపీ, తెలంగాణ రెండూ వాడుకోవచ్చు. కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువున్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందామని చంద్రబాబు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తాను ఏనాడూ అడ్డుచెప్పలేదు. తెలంగాణ పై భాగంలో ఉన్నది. కింద ఉన్న ఏపీ నీళ్లు వాడుకుంటే తప్పేంటి అని ప్రశ్నించారు. సముద్రంలో కలిసే నీళ్లు వాడుకుంటామంటే రాద్ధాంతాలు, అభ్యంతరాలు ఎందుకు అని అడిగారు. తెలంగాణలోనూ ప్రాజెక్టులు కట్టాలి ప్రజలు, రైతులు అందరూ బాగుండాలని కోరుకుంటాను అంతేకానీ ప్రజా ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయను అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనవసరంగా గొడవలు చేసి ప్రజలను మభ్యపెట్టొద్దని రెండు రాష్ట్రాల నాయకులకు చంద్రబాబు సూచించారు. బనకచర్లతో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. కాగా, బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు మూడు విధాలుగా ముందుకు వెళతామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రధాని సహా కేంద్రమంత్రులను కలిసి దీనిపై అభ్యంతరాలు చెబుతామన్నారు. కిషన్‌రెడ్డి కూడా తమతో కలిసి రావాలన్నారు. నాడు కేసీఆర్, జగన్ కలిసి రాయలసీమకు గోదావరి నీళ్లు తరలిస్తామన్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను హరించేలా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్‌గా సరిత




హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్‌గా చేరిన సరిత, ఈ దేశంలోని ఎంతోమంది మహిళలకు ఆదర్శమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. గురువారం డ్రైవర్ సరిత, మంత్రి సురేఖను వారి జూబ్లీహిల్స్ నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా సరితను శాలువాతో మంత్రి ఘనంగా సత్కరించారు. రానున్న రోజుల్లో మరింత రాణించాలని మంత్రి అభిలాషించారు. ఈ నేపథ్యంలో సరిత తన కుటుంబ సమస్యలు మంత్రి సురేఖకు నివేదించగా, ఏటువంటి సమస్యలున్నా తనను సంప్రదించాలని సూచించగా, ఆమె మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# శిక్షణ పొందితే సాధించనిది ఏమీ లేదు

**కుటుంబానికి తల్లిదండ్రులకు భరోసాగా ఉండాలి**

**కంపెనీలు రాకతో ములుగు జిల్లా అభివృద్ధి**

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**




ములుగు జిల్లా, జూన్ 19 (తీన్మార్ న్యూస్): యువతి, యువకులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలని, యువత కుటుంబాలకు భారం కాకుండా తల్లిదండ్రులకు భరోసాగా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన 100 మంది నిరుద్యోగులలో పలు కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైన 51 మంది యువతకు నియామక పత్రాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రవిచందర్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పలు కంపెనీల ద్వారా శిక్షణ పొంది ప్రతిభ పెంపొందించుకుంటే సాధించనది ఏమీ లేదని అన్నారు. ఎక్కువ వేతనం రావడం లేదని నిరాశ చెందకుండా వచ్చిన ఉద్యోగ అవకాశాలను చేస్తూనే ఎక్కువ వేతనం వచ్చే ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పలు కంపెనీలను కాపాడుకుంటూనే ఇతర కంపెనీలు రావడానికి ప్రయత్నించాలని, కంపెనీలు రాకతో ములుగు నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతిభ పెంపొందించుకోవడానికి టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరు నెలల క్రితం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇప్పటికీ శిక్షణ పొందిన వంద మందిలో 51 మంది యువతక ఉద్యోగ అవకాశాలు పొందారని అన్నారు. టాస్క్ సెంటర్ ఆవరణంలో శ్రీయ ఇన్ఫోసియస్ కంపెనీ ఏర్పాట్లు చేసి అందులో ముగ్గురికి ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగింది. నేడు యువత నిరక్షరాస్యత నుండి అక్షరాస్యతకు ఎదిగి ఉద్యోగ అవకాశాలు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 40 కంపెనీలకు చెందిన యజమానులు ములుగు జిల్లాలో పర్యటించారని, 10 గ్రామాలను దత్తత తీసుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. ఈ రోజున 16 కంపెనీ లు పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ఒక శక్తి లాగా పనిచేస్తూ ఇప్పటికే పలు కంపెనీలు రావడానికి కృషి చేయడంతో పాటు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించబోతున్నారని, కంపెనీలు ఎదగడానికి ఉద్యోగులు కృషి చేస్తే వేతనాలు పెరుగుతాయని అన్నారు. ఎదుగుదలకు హద్దులేదని, చిన్న ఉద్యోగమని చులకన చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సిన్హా - టాస్క్ సిఇఒ ప్రదీప్ రెడ్డి - టాస్క్ ప్లేస్‌మెంట్ డైరెక్టర్ సేన్న రెడ్డి - టాస్క్ రీజినల్ సెంటర్స్ హెడ్,సుధీర్ - టాస్క్ క్లస్టర్ మేనేజర్, రవి - సిఇఒ, శ్రీయా ఇన్ఫోటెక్, వినోద్ - సిఎస్ఆర్ ఇన్‌ఛార్జి, బాలా - కాగ్నిజెంట్ సిఎస్ఆర్ బృందం, డొమైన్: ఐటి, ఐటిఇఎస్, ఫార్మా, బ్యాంకింగ్, మార్కెటింగ్, అమ్మకాలు, వ్యవసాయం, ఫైనాన్స్ మరియు నాన్ బ్యాంకింగ్, కంపెనీలకు చెందిన యాజమాన్యాలు టాస్క్ రీజినల్ సెంటర్ లో శిక్షణ పొందిన 100 మంది యువత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

**ఈ నెల 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం**

**విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, జూన్ 19 (తీన్మార్ న్యూస్): ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియం నందు ఉదయం 7 గంటలకు అంతర్జాతీయ యోగా ఉత్సవాల వేడుకలను నిర్వహించనున్నట్లు గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పక పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. ప్రస్తుత జీవనశైలిలో ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ఆరోగ్యం మెరుగుపరచుకోవడానికి అలాగే చురుగ్గా ఉండడానికి యోగ మంచి సాధనమని అట్టి యోగ ఆసనాలను ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తారని తప్పక అందరూ ప్రతిరోజు ఆచరించాలని సూచించారు. ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, అన్ని గ్రామ పంచాయతీలు, అంగన్వాడి కేంద్రాలు, స్కూళ్లలో, కాలేజీలలో ఇలా జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తప్పకుండా జరపాలని కలెక్టర్ కోరారు. ఈ యోగా ఉత్సవానికి హాజరయ్యే విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు యోగకి సౌకర్యవంతంగా ఉండే దుస్తులను (వైట్ కలర్ టీ షర్ట్, వైట్ కలర్ ప్యాంట్) ధరించి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు

# మోడ్రన్ పబ్లిక్ టాయిలెట్స్ ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం, జూన్ 19 (తీన్మార్ న్యూస్): భద్రాచలం కునవరం రోడ్ ప్రభుత్వ జూనియర్ కాలేజి నందు మోడ్రన్ పబ్లిక్ టాయిలెట్స్ ను ప్రారంభోత్సవం సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సహాయ ఉపకారణముల కొరకు దరఖాస్తుల స్వీకరణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 19 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకారణంలో కొరకు అర్హులైన వారి నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవడానికి ఈ నెల 27 వరకు పొడిగించినట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి జేఎం స్వర్ణలత లెనిన్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు రిట్రో ఫిట్టేడ్ మోటార్ వాహనాలు, బ్యాటరీ వీల్ చైర్లు మొబైల్ బిజినెస్ బ్యాటరీ వీల్ చైర్లు బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో హైబ్రిడ్ వీల్ చైర్ లాప్టాప్స్ టాప్స్, 5G స్మార్ట్ ఫోన్ మరియు ట్రై సైకిల్ వీల్ చైర్లు వినికిడి యంత్రాలు కొరకు ఆన్లైన్ ద్వారా https://tgobmms.cgg.gov.in దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హతను అనుసరించి సహాయ ఉపకరణముల కొరకు ఈనెల 27లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చేసుకున్న దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం IDOC G1 నందు దరఖాస్తులు అందించవలసిందిగా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు ఇతర వివరముల కొరకు 63019 81960 83310 06010.

# సండే బ్రిక్స్ ఓపెన్ చాలెంజ్ - ప్రతి ఒక్కరికీ అవకాశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 19 (తీన్మార్ న్యూస్): పర్యావరణ హితంగా మట్టి ఇటుకలు తయారు చేయండి %-% ఆరోగ్యాన్ని పొందండి %-% బహుమతులు గెలుచుకోండి" అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఒక ప్రకటనలో తెలిపారు. సండే బ్రిక్స్ చాలెంజ్ పేరుతో మన జిల్లా యంత్రాంగం వినూత్నంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ఈ నెల 22.06.2025 (ఆదివారం), ప్రగతి మైదానం, కొత్తగూడెం లో ఉదయం 6:00 %ూవీ% నుండి 9:00 %ూవీ% వరకు జరిగే ఈ ఓపెన్ ఛాలెంజ్ లో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనవచ్చని తెలిపారు. బెంగళూరులోని %జూజుదీ% నిపుణులు సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ప్రగతిమైదానంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఇది కేవలం పోటీ మాత్రమే కాదని, కొద్దిసేపు మట్టితో పనిచేసే అనుభవం ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని, మార్పు పట్ల కొత్త దృష్టిని కలిగిస్తుందన్నారు. ఎక్కువ ఇటుకలు తయారు చేసిన వ్యక్తిని "బ్రిక్స్ ఛాంపియన్" గా గుర్తించి, తాను స్వయంగా టీ-షర్ట్ బహుమతి అందజేయడం జరుగుతుందని తెలిపారు. యువత, వాకర్లు, పౌరులు, విద్యార్థులు ఉదయం 7 గంటలలోపు హాజరై ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక వనరుల వినియోగం, శ్రమకు గౌరవం, ఆరోగ్యకరమైన జీవనశైలి, సామాజిక ఐక్యత, వ్యక్తిగత చొరవ వంటి విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా, ఓపెన్ చాలెంజ్ అనంతరం అధికారులు, ఉద్యోగుల కోసం ఇట్టి ఇటుకలు తయారీ పై వర్క్‌షాప్ ఉదయం 9:00 AM నుండి మధ్యాహ్నం 1:00 PM వరకు నిర్వహించబడుతుందని కలెక్టర్ తెలిపారు

# ప్రైవేటు స్కూలు బస్సులపై పిర్యాదు



భూపాలపల్లి, జూన్ 19 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు స్కూలుకు సంబంధించి బస్సులు వ్యాన్లు పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్లడం జరుగుతుందని అలాగే బస్సు వ్యాన్ పార్కింగ్ ప్లేస్ లలో పెట్టకుండా రోడ్డుమీద పెడుతున్నారు ప్రజానీకానికి ఇబ్బందులు జరుగుతున్నాయి

బస్సు వ్యాన్ల కండిషన్ ఫిట్నెస్ టాక్స్ పొల్యూషన్ డ్రైవర్ లైసెన్సులు అధిక స్పీడు నియంత్రణ గురించి తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆర్టిఏని కలిసి ముందుగా పేర్కొన్నటువంటి అంశాల మీద తనిఖీలు చేయాలని పిల్లల జాగ్రత్త కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్కూల్ బస్సు వ్యాన్ లలో సీటు పరిమితికి మించి పిల్లల్ని ఎక్కించరాదని విద్యార్థులకు దిగేటప్పుడు ఎక్కేటప్పుడు రోడ్డు దాటించడానికి ప్రతి బస్సులో ఒక వ్యక్తిని పెట్టి జాగ్రత్తగా పంపించాలని రవి పటేల్ కోరారు. ఎవరైతే స్కూలు యాజమాన్యాలు ఆర్టిఏ నిబంధనలను ఉల్లంఘించిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రవి పటేల్ ఆర్టిఏకి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.

# గుడుంబా రవాణా చేస్తున్న ఆటో పట్టివేత ఇద్దరు అరెస్ట్



పరకాల, జూన్ 19 (తీన్మార్ న్యూస్): గురువారం పరకాల ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు మండలం కటాక్షపూర్ వద్ద రూట్ వాచ్ నిర్వహించి నందిగామ రేలకుంట నుండి ఆత్మకూరు మండలంలోనికి ఆటో లో గుడుంబా రవాణా చేస్తున్న భూక్యా సుజాత, భూక్యా జగన్ అనే ఇద్దరిని అరెస్ట్ చేసి ఆటో, (15) లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ రూట్ వాచ్ కార్యక్రమంలో ఎస్ ఐ సులోచన, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్, దిలీప్ లు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**తక్షణమే పరిష్కారం అయిన మహిళా రైతు సమస్య**



జనగామ జిల్లా, జూన్ 19 (తీన్మార్ న్యూస్): ఏళ్ళ తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్య లకు రెవెన్యూ సదస్సు ల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలం లక్ష్మ పుర్ గ్రామం లో జరుగుతున్న రెవెన్యూ సదస్సు ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సాంకేతిక అంశాలను జాగ్రత్తగా గమనించాలని, సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులలో పొందుపర్చాలని అన్నారు. ఎలాంటి వివాదాలు లేని తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన తరువాత క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. సదస్సులో భాగంగా అదే గ్రామానికి చెందిన నూకల సాత్విక అనే మహిళా రైతు పాస్ బుక్ లో తప్పుగా తన పేరు స్వాతిక అని పడడంతో ఈనాటి రెవెన్యూ సదస్సు లో తన పేరు సవరణ కోసం దరఖాస్తు చేసుకుంది. వెంటనే తహసీల్దార్ స్పందించి భూ భారతి పోర్టల్ లో ఆమె పేరు ను సవరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, డి. టి పాల్గొన్నారు

# దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుంది

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 19 (తీన్మార్ న్యూస్): దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఐడి ఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు అలింకో వారి సహాయంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణముల పంపిణి శిభిరాన్ని జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుండాలని దివ్యాంగులకు అద్భుతమైన తెలివి తేటలు, ప్రతిభా పాటవాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులకు ప్రత్యేక కోట ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా బలపడేందుకు తోడ్పడతామని అన్నారు. జైపాల్ రెడ్డి దివ్యాన్ గుడు అయినప్పటికి సుదీర్ఘ కాలం పాటు రాజకీయ నాయకుడుగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. లోకల్ బాడి ఎన్నికల్లో సైతం దివ్యాంగుల ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. అలీంకో సంస్థ ద్వారా జిల్లా వ్యాప్తంగా 204 భూపాలపల్లి నియోజక వర్గంలో 154 దివ్యాంగులకు 21 రకాల వివిధ సహాయ ఉపకరణాలు అందించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా జిల్లాలో 8640 మంది 14 నుండి 18 సంవత్సరాల వయసు గల కిషోర బాలికలను గుర్తించి వారిని రక్త హీనత నుండి కాపాడడి, సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేసేందుకు పల్లి పట్టీలు, మిల్లెట్ పట్టీలు, నెలకు రెండుసార్లు అందించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆరోగ్య పరిరక్షణ లి భాగంగా ప్రభుత్వం ఇందిరమ్మ అమృతం కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం దివ్యాన్గులకు ఉప కరణాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, డిడబ్ల్యూఓ మల్లేశ్వరి, ఆలిం కో ప్రోస్టేటిక్ అండ్ ఆర్థోటిస్ట్ రష్మీ రాజన్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్







హనుమకొండ జిల్లా, జూన్ 19 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ జిల్లా కలెక్టరేట్ లోని పరిపాలన విభాగం, డీ, ఇ సెక్షన్లతోపాటు ఎలక్షన్ సెల్, మినీ కాన్ఫరెన్స్ హాల్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, చైల్డ్ కేర్ సెంటర్, రికార్డు రూమ్, ఎన్ఐసి, వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులను కలెక్టర్ పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భూభారతి పథకం గడువు పెంచాలి

**బీఎస్ఎస్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ కి వినతి**



శాయంపేట జూన్ 19 (తీన్మార్ న్యూస్): బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం అందచేత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి పథకం గడువు పెంచాలని బహుజన సంక్షేమ సంఘం బిఎస్ఎస్ ఆధ్వర్యంలో శాయంపేట డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి దరఖాస్తు గడువు పెంచాలని చాలామంది పేద రైతులు ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియక దరఖాస్తు చేసుకోలేదని ఇంకో వారం రోజులు గడువు పెంచాలని డిప్యూటీ తహసిల్దార్ కి ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం బి ఎస్ ఎస్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారపెల్లి క్రాంతి కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సుమన్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారేపల్లి విజయ్ కుమార్, కిరణ్ బాను తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు జిల్లా స్థాయి ఎంపికలు

మహబూబాబాద్ జిల్లా, జూన్ 19 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ ఆదేశాల మేరకు స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు జిల్లా స్థాయి ఎంపికలను ఈ నెల 24 తేదీన ఉదయం 7 30గంటలకు పట్టణంలోని స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియం నందు నిర్వహించబడునని జిల్లా యువజన క్రీడల అధికారి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు మూడు అంచెల్లో ఎంపిక విధానం ఉంటుందని 2025-26 విద్యా సంవత్సరంనకు గాను నాలుగవ తరగతిలో ప్రవేశానికి మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి ఎంపికలకు ఈనెల 24 తేదీన ఉదయం 7 30గంటలకు పట్టణంలోని స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియం నందు నిర్వహించబడునని అన్నారు. కావున 18 మండలాలలో ఎంపిక అయిన విద్యార్థిని విద్యార్థులు సకాలంలో జిల్లా సెలక్షన్ కు హాజరు కావలసిందిగా కోరారు. ఇతర వివరాలకు 9440630681 ఫోన్ నెంబర్లో సంప్రదించగలరన్నారు.

# ములుగు జిల్లాలో 'మృత్యుదారి'

**కలెక్టర్ మా గ్రామానికి రావాలి..**
**గత కథనానికి స్పందించి ఉంటే...**
**ఈ ప్రమాదం జరిగేదే కాదు...**
**అధికారులు కళ్లు తెరిచేదెప్పుడు..?**
**రోడ్డు ప్రమాదాలపై తీవ్ర ఆందోళనలో ప్రజల**
**తక్షణమే స్పందించాలని గ్రామస్తుల డిమాండ్**







వెంకటాపూర్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలం, ఇంచెంచెర్వుపల్లి రోడ్డు అధ్వాన్న పరిస్థితిపై "తీన్మార్ తెలుగు దినపత్రిక"లో గతంలో ప్రచురితమైన కథనాన్ని నిజం చేస్తూ, నిన్న (గురువారం) జరిగిన రోడ్డు ప్రమాదం గ్రామస్తులను మరింత ఆందోళనకు గురిచేసింది. జాతీయ రహదారి 165 జాకారం నుండి ఇంచెంచెర్వుపల్లికి వెళ్లే మార్గంలోని ఈ రోడ్డు పరిస్థితి ప్రయాణికులకు నరకాన్ని చూపుతోంది. జూన్ 10, 2025న "తీన్మార్ తెలుగు దినపత్రిక"లోనే "కలెక్టర్ మా గ్రామానికి రావాలి.. రోడ్డుపై వెళ్లాలంటే యముని దగ్గరకి వెళ్ళొచ్చినట్టే" అనే శీర్షికతో కథనం ప్రచురితమైనప్పటికీ, జిల్లా కలెక్టర్ గానీ, సంబంధిత అధికారులు గానీ ఇప్పటివరకు స్పందించకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో, ఈ రోడ్డుపై ప్రయాణించే స్థానికులు మరియు ఇతరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తాజాగా జరిగిన ప్రమాదంలో, జీవంతరావుపల్లి గ్రామానికి చెందిన 40 ఏళ్ల చంద్రమోహన్ తన పనుల నిమిత్తం ఇంచెంచెర్వుపల్లి గ్రామానికి వచ్చి తిరిగి వెళ్తుండగా, రోడ్డుపై పోసిన కంకర వలన బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన చంద్రమోహన్‌ను గ్రామంలోని ఆశా వర్కర్ మమత, ఆగే విజేందర్, బానోత్ అరుణ్ ములుగు ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు.

ఇదివరకే ఈ రోడ్డు కారణంగా గ్రామంలో ఒకరికి నడుము విరిగిన సంఘటన కూడా ఉంది. దూర ప్రాంతాల నుండి వచ్చేవారు రాత్రి వేళల్లో ప్రయాణించాల్సి వస్తే, కంకర రోడ్డుపై బైక్ టైర్లు జారిపోవడం సర్వసాధారణంగా మారింది. రాత్రి సమయంలో ఇద్దరు బైక్‌పై ప్రయాణించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఆటోలను అద్దెకు పిలిస్తే, రోడ్డు బాగోలేదని, టైర్లు పంక్చర్లు అవుతాయని చెప్పి రూ.400 నుండి రూ.500 వరకు అధిక ఛార్జీలు డిమాండ్ చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారీ కూలి పని చేసుకునే కుటుంబాలకు చెందిన వారు ఇలా ప్రమాదాలకు గురైతే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు అసంపూర్తిగా ఉండటం వల్ల ఇంకా ఎంతమంది ప్రమాదాలకు గురవుతారోనని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. వారానికి ఒక ప్రమాదం జరుగుతున్నా కూడా అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజలు తీవ్ర భయాందోళనలతో జీవిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. కనుక, ఇప్పటికైనా అధికారులు, జిల్లా కలెక్టర్ ఈ విషయంపై తక్షణమే స్పందించి, ఇంచెంచెర్వుపల్లి రోడ్డును పూర్తి చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సికిల్ సెల్ అనీమియా నిర్మూలనకు సమగ్ర కృషి

**డాక్టర్ బి. రవి రాథోడ్**




మహబూబాబాద్ జిల్లా, జూన్ 19 (తీన్మార్ న్యూస్): గురువారం మహబూబాబాద్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన "వరల్డ్ సికిల్ సెల్ డే" ధర్తి, ఆబా, జన్ బాగీదరి " అభియాన్ క్యాంపియన్ కు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు సికిల్ సెల్ అనీమియాను నిర్మూలించేందుకు సమిష్టిగా చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుండగా, మహబూబాబాద్ జిల్లాలో జూలై 3 వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ వ్యాధి ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందని, సుమారు 2.5 లక్షల మంది పిల్లలు మరియు వారి కుటుంబాలను రక్షించడం లక్ష్యమని తెలిపారు. దేశవ్యాప్తంగా 17 హై ఫోకస్ రాష్ట్రాలలో 278 జిల్లాల్లో ఈ పథకం అమలవుతుందని, మహబూబాబాద్ జిల్లాలో, 232000 మందికి సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయడం జరిగిందనిపేర్కొన్నారు. సికిల్ సెల్ అనీమియా ఒక జన్యు సంబంధ రక్త వ్యాధి అని, ఎర్ర రక్తకణాలు సాధారణంగా గుండ్రటి ఆకారంలో ఉండగా, ఈ వ్యాధిగ్రస్తులలో ఇవి కొడవలి (సికిల్) ఆకారంలోకి మారుతాయని, దీని వల్ల రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడి రక్తహీనతతోపాటు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలుగుతాయని వివరించారు. ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ దేశి రామ్ నాయక్ మాట్లాడుతూ, గిరిజనులందరూ కూడా సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేసుకోవడానికి, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులను సంప్రదించాలని కోరడం జరిగింది. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ వ్యాధి లక్షణాలు సాధారణంగా ఆరు నెలల వయసులోనే కనిపించడం ప్రారంభమవుతాయని, రక్తహీనత, జాండీస్, కీళ్ల నొప్పులు, శరీర వాపులు, తరచుగా ఇన్ఫెక్షన్లు, దృష్టి సమస్యలు వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. వీటిని నివారించేందుకు ఎక్కువ నీరు త్రాగడం, పోషకాహారం తీసుకోవడం, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడటం అవసరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, వైద్యాధికారి మౌనిక, డిప్యూటీ డెమో కే. ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి. రాజు, సూపర్వైజర్ కే.ఎల్.ఎన్. స్వామి, లోక్య, పుష్పలీల, మౌనిక, కిరణ్మయి, హెచ్.ఈ.ఓ శ్రీనివాస్, ఆశ్రమ పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

**జిల్లాలో 1,41,727 మంది రైతుల ఖాతాల్లో రూ.119 కోట్ల 42 లక్షలు**

**ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం**

వరంగల్ జిల్లా, జూన్ 19 (తీన్మార్ న్యూస్): రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలం లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 19 వ తేదీ ఉదయం 10 గంటల వరకు

1,41,727 మంది రైతుల ఖాతాల్లో రూ.119 కోట్ల 42 లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి రాజమణి తెలిపారు. వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 19 ఉదయం 10 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 13 మండలాల నుంచి 1,65,184 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్దిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 166 కోట్ల 45 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, అందులో 148 కోట్ల 65 లక్షల 11 వేల 141 రూపాయలు ఖజానా ద్వారా పంపిణీకి సంబంధించి నమోదయ్యాయి. కాగా ఇప్పటి వరకు 1,41,727 మంది రైతులకు 119 కోట్ల 42 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి. ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్లు సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. చెన్నారావుపేట మండలంలో 10,286 మంది రైతులకు 8 కోట్ల 81 లక్షల రూ.లు, దుగ్గొండి మండలంలో 13,491 మంది రైతులకు 10 కోట్ల 81 లక్షల రూ.లు, ఖానాపూర్ మండలంలో 8072 మంది రైతులకు 7 కోట్ల 2 లక్షలు, నల్లబెల్లి మండలంలో 12,213 మంది రైతులకు 10 కోట్ల 68 లక్షల రూ.లు, నర్సంపేట మండలంలో 11,275 మంది రైతులకు 8 కోట్ల 16 లక్షల రూ.లు, నెక్కొండ మండలంలో 13,538 మంది రైతులకు 11 కోట్ల 85 లక్షల రూ.లు, గీసుగొండ మండలంలో 11,850 మంది రైతులకు 9 కోట్ల 58 లక్షల రూ.లు, ఖిలా వరంగల్ మండలంలో 4355 మంది రైతులకు 2 కోట్ల 81 లక్షల రూ.లు, పర్వతగిరి మండలంలో 12,487 మంది రైతులకు 11 కోట్ల 6 లక్షల రూ.లు, రాయపర్తి మండలంలో 16,644 మంది రైతులకు 15 కోట్ల 61 లక్షల రూ.లు, సంగె%శీ% మండలంలో 13,562 మంది రైతులకు 11 కోట్ల 49 లక్షల రూ.లు, వరంగల్ మండలంలో 1565 మంది రైతులకు 1 కోట్ల 41 10 లక్షల రూ.లు, వర్ధన్నపేట మండలంలో 12,049 మంది రైతులకు 10 కోట్ల 43 లక్షల రూ.ల రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లాలను రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

మహబూబాబాద్ జిల్లా, జూన్ 19 (తీన్మార్ న్యూస్): ఇందు మూలముగా పత్రికాముఖముగా తెలియజేయునది ఏమనగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, అధ్యయన కేంద్రం, బంజార హిల్స్ రోడ్ నెం 14, కె బి. ఆర్ పార్క్ కు ఎదురుగా హైదరాబాద్ నందు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యు. పి. ఎస్. సి) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సియస్ ఏ టి ) 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు 33 జిల్లాలకు చెందిన నిరుద్యోగులైన అర్హులైన ఎస్సీ ఎస్టీ. బీసీ. మరియు మైనారిటీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3 లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు http;//tsstudycircle.co.in వెబ్సైటు ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే 18. 06. 2025 నుండి 07.07.2025 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ సంచాలకులు డాక్టర్ కె. జగన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 13.07.2025 రోజున ఎంపిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ప్రవేశ పరీక్ష లో పొందిన మేరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి ఎస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్ లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు 10నెలల పాటు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున అర్హులైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు పైన తెలిపిన వెబ్ సైటు ద్వారా తెలుసుకోగలరన్నారు.

# మహిళా సంఘాలను బలోపేతం చేయడమే ప్రభుత్వం లక్ష్యం

**మహిళలు ఆర్థిక స్వావలంబన చెందాలి**
**కుట్టుమిషన్ శిక్షణ ముగింపు**
**కార్యక్రమంలో కుట్టు మిషన్లు, ధ్రువపత్రాల పంపిణీ**
**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**



ములుగు జిల్లా, జూన్ 19 (తీన్మార్ న్యూస్): మహిళా సంఘాలను బలోపేతం చేసి వారికి ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లాలోని జగ్గన్నపేట గ్రామం ఆశ్రమ జూనియర్ కళాశాల ప్రాంగణం లో కుట్టు మిషన్ ఉచిత శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్, ధ్రువపత్రాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చాలా మంది నైపుణ్యం లేని కారణంగా ఉపాధికి దూరంగా ఉంటున్నారని, దూర ప్రాంతాలకు పనికోసం వెళ్ళి మళ్ళీ ఇంటికి వెనుతిరిగి వస్తున్నారని, ఈ పరిస్థితి దృష్టిలో పెట్టుకొని మహిళలు ఉన్నదగ్గరనే ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో వారికి ఈ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల అభివృద్ధి కొరకు కట్టుబడి పనిచేస్తున్నదని అన్నారు. వివిధ పాఠశాలల్లో అవసరమైన మేరకు ఏకరూప దుస్తులను మహిళా సంఘాలకు ఆర్డర్ ఇచ్చి వారి ద్వారా విధ్యార్థులకు బట్టలు కుట్టించడం ద్వారా మహిళా సంఘాలకు దాదాపు 30 కోట్ల రూపాయల లాభం వారికి చేకూర్చడం జరిగినదని తెలిపారు. భవిష్యత్తు లో రాబోయే విద్యాసంస్థలలోని పిల్లలకు కూడా మహిళా సంఘాల ద్వారానే బట్టలు కుట్టేలా వారికి ఆర్డర్ లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 15 సం.ల నుండి 60 సం.ల లోపు వయస్సున్న మహిళలు అందరూ తప్పకుండా మహిళా సంఘాలలో చేరాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగానే మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, బస్సులు, సోలార్ విద్యుత్తు ఉత్పత్తి అవకాశాలను అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలు ప్రభుత్వ సహకారాన్ని వినియోగించుకొని ఉన్నతంగా ఎదగాలని, తద్వారా తెలంగాణ ప్రగతి పథంలో నడిచేలా మనమంతా ముందడుగు వేద్దామని అభిలషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలను ఆర్థికంగా పరిపుష్టం చేసే ఉద్దేశ్యంతో మంత్రివర్యులు ప్రత్యేక చొరవతో జగ్గన్నపేట గ్రామంలో వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. నైపుణ్య శిక్షణ ఇవ్వడమే కాకుండా శిక్షణతో పాటు ఉపాధి కల్పించినప్పుడు మాత్రమే అది సార్థకం అవుతుంది. ఇలాంటి ఒక మంచి కార్యక్రమం ఇంతటితోనే ఆగిపోకుండా వివిధ కంపెనీలతో ఒప్పందం చేసుకొని ప్రతిభావంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నెలవారీ ఆదాయం కూడా చేకూరేలా చూసి ఈ కార్యక్రమాన్ని పరిపూర్ణం చేయడం జరుగుతున్నదని ఇప్పటికే 3 కంపెనీలతో మాట్లాడటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా సంక్షేమ అధికారి తుల రవి మాట్లాడుతూ జిల్లాలో మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క చొరవతో జగ్గన్నపేట గ్రామంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ములుగు ఆధ్వర్యం లో డేటా ప్రో సంస్థ శిక్షణ సహకారంతో గత నెల రోజులుగా గ్రామంలోని అర్హులైన 175 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ అందించడం జరిగినదని అన్నారు. జిల్లా కలెక్టర్ అనునిత్యం మమ్మల్ని వెన్నంటి నడిపి ఈ కార్యక్రమం విజయవంతం చేసేలా ప్రోత్సహించారని అన్నారు. అనంతరం డేటాప్రో సంస్థ నిర్వాహకులు రవీందర్ మాట్లాడుతూ మంత్రివర్యులు సీతక్క ప్రత్యేక చొరవతో ఇంతటి భారీ కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా మహిళా సాధికారతా కేంద్రం ములుగు నేతృత్వం లో మా డేటాప్రో సంస్థ ద్వారా విజయవంతముగా ఇట్టి కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇంతటి అవకాశం ఇచ్చినందుకు మంత్రికి, జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు మొదటి విడతగా 75 కుట్టు మిషన్ లను మంత్రి అందచేశారు. అనంతరం ICDS ములుగు ప్రాజెక్టు CDPO శిరీష ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం లో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రం లో చేరిన చిన్నారులకు మంత్రి సీతక్క, కలెక్టర్ లు అక్షరాభ్యాసం చేశారు. పిల్లలు మంత్రి సమక్షంలో ఎంతో ఉల్లాసంగా పాటలు పాడి వినిపించారు. పిల్లల ఉత్సాహాన్ని చూసి మన అంగన్వాడీ పిల్లలు కార్పోరేట్ కు ధీటుగా ఉత్సాహంగా చదవడం ఎంతో సంతోషంగా ఉందని సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి తుల రవి, డి ఎస్ పి రవీందర్, ట్రైబల్ వెల్ఫేర్డి డి పోచం, ఎం పి డి రామక్రిష్ణ, జిల్లా మహిళా సాధికారతా కేంద్రం (DHEW) DMC రమాదేవి, DCPO J. ఓంకార్, ICDS ములుగు ప్రాజెక్టు పరిధిలోని వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారతా కేంద్రం, DCPU, CHL, సఖి, డేటాప్రో సంస్థల సిబ్బంది, శిక్షణ లో పాల్గొన్న మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పరిమిషన్ లేని శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసి వేయాలి

**ఎంఎస్ఎఫ్ ఏబిఎస్ఎఫ్ బి ఎస్ ఎఫ్ ఎస్ ఎఫ్ ఐ సంఘాలు**




హన్మకొండ, జూన్ 19 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లాలో పరిమిషన్ లేకున్న ఇష్ట రాజ్యాంగ బ్రాంచిలు ఓపెన్ చేసుకొని విద్యార్థుల నుండి లక్షల్లో ఫీజుల దోపిడీ చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసి వేయాలని సర్క్యూట్ గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న బ్రాంచ్ దగ్గర ఎం ఎస్ ఎఫ్ ఏ భి ఎస్ ఎఫ్ బి ఎస్ ఎఫ్ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూల్ ముందు దర్నా చేయడం జరిగింది అనంతరం విద్యార్థి నాయకులు మంద నరేష్ బోట్ల మనోహర్ బోచ్చు తిరుపతిలు మాట్లాడుతూ జిల్లాలో కనీస పరిమిషన్ లేకుండా ఇష్ట రాజ్యాంగ అడ్మిషన్స్ లేకుండా లక్షల్లో ఫీజుల దోపిడీ చేస్తున్న శ్రీ చైతన్య విద్యసంస్థలను మూసివేయకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకరం అని అన్నారు శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసి వేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు జిల్లా కలెక్టర్ స్పందించి పరిమిషన్ లేని శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసివేసి విద్యార్థులకు న్యాయం చేయాలనీ అన్నారు లేని యెడలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులను పోలీస్ లు సముదయించారు ఈ కార్యక్రమంలో శ్రీనాధ్ సాయి గణేష్ రూపేష్ మురళి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ నిర్మాణానికి వర్సిటీ భూములను కేటాయించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**అన్యక్రాంతమవుతున్న యూనివర్సిటీ భూములను కాపాడాలి**
**యూనివర్సిటీ భూముల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలి**
**కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు**



హన్మకొండ కేయు, జూన్ 19 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీకీ చెందిన పదిహేను ఎకరాల భూములను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఈ నెల పదిహేడవ తారీఖున కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మీటింగులో ఎజెండా పెట్టి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ ఆమోదించిన నిర్ణయాన్ని యూనివర్సిటీ విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా వ్యతిరేకిస్తూ గురువారం కాకతీయ యూనివర్సిటీ అతిథి గృహంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల బాధ్యులు మాట్లాడుతూ వెంటనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి యూనివర్సిటీ భూములు కేటాయించడానికి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, యూనివర్సిటీ అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేసారు. వెంటనే యూనివర్సిటీ భూముల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలనీ, గతంలో కూడా అన్యక్రతానికి గురైన యూనివర్సిటీ భూములు హద్దులు నిర్ణయించి యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ ను ప్రభుత్వం ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయమే అయితే దాని నిర్మాణానికి యూనివర్సిటీ భూములను కేటాయించడం సబాబు కాదనీ, ఇప్పటి వరకు యూనివర్సిటీ భూములను పోలీస్ స్టేషన్, సిఆర్పిఎఫ్ క్యాంపులకు ఇతర ప్రభుత్వ వినియోగాలకు వాడుకుంటూనే ఉన్నారు. అయితే ఇది కేవలం తాత్కాలికంగా ఉపయోగించుకునే వెసులుబాటును మాత్రమే కల్పించిన, వారు పూర్తిస్థాయిలో యూనివర్సిటీ భూముల్లోనే నిర్మాణాలు చేసుకొని ఉంటూ, రోజురోజుకు యూనివర్సిటీ భూములను సిఆర్పిఎఫ్ వాళ్లు గ్రౌండ్ నెపంతో శుభ్రం చేసుకోని, వారి పరిధిని విస్తరించుకున్న కాకతీయ యూనివర్సిటీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా భవిష్యత్ తరాలకు, అకాడమిక్ అవసరాలకు కావలసినటువంటి యూనివర్సిటీ భూములను రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి దుర్మార్గంగా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ ఆమోదించడం హేయమైన చర్యగా భవిస్తూ, వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని యూనివర్సిటీ భూములను పరిరక్షించాలనీ, లేని యెడల విద్యార్థి సంఘాలు, విద్యార్థుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఉద్యమాలు చేపడతామని వారన్నారు. ఈ పత్రిక సమావేశంలో పాల్గొని మాట్లాడిన విద్యార్థి సంఘాల నాయకులు పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, బిఆర్ఎస్వి యూనివర్సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పస్తం అనిల్, పిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సనత్ జయ సూర్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ శివ, ఎఐడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధులు మాట్లాడారు. అలాగే ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు సాయి కోబ్లర్, ఉప్పుల శివ, జశ్వంత్, గణేష్, సురేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# బనకచర్లపై బీఆర్ఎస్ రాజకీయ చిచ్చు!

బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్లీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కేసీఆర్ పార్టీ బీఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృధాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృధాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృధాగా పోయింది. కేవలం కమిషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్దం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యవహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగిం చుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభ కోణం బీఆ ర్ఎస్ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బీఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బీఆర్ఎస్ బరి తెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ వి చారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మె త్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసు కుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తడి తగ్గు తుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళ్లు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే...ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి. రాయలసీమకు నీళ్లు పారిద్దామన్న కెసిఆర్ ఈ పంచాయితీపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోగా ఏటా అపారమైన వరదనీరు వెల్లువెత్తుతుంది. ఈ వరదనీటిని వాడుకొనేందుకే గోదావరిపై బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేస్తున్నారు. ఈ వివాదం జటిలం కావడానికి బిఆర్ఎస్ కారణం తప్ప మరొకరు కాదు. దీంతో పాటు జగన్మోహన్‌రెడ్డి కూడా బాధ్యులే. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణ జలాలు పంపకానికి తోడు, గోదావరి జలాల వాటాలు తేల్చేందుకు ట్రిబ్యునల్ వేయాలని తీర్మానం చేశారు. అయితే కృష్ణ జలాల ట్రిబ్యునల్ కోసమే కేసీఆర్ పట్టుబట్టారు. దానితో బీజేపీ 2023 ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం కృష్ణా ట్రిబ్యునల్ వేసింది. కానీ గోదావరి ట్రిబ్యునల్ ఇంతవరకు వేయలేదు. కేసీఆర్ లాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రం వెంట పడలేదు. సంవత్సరం గడచిపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా గోదావరి ట్రిబ్యునల్‌పై అంత పట్టుదలగా లేదు. గోదావరి ట్రిబ్యునల్ నియామకమై ఎవరి వాటాలు ఎంతో తేలిపోయి ఉంటే, ఇప్పుడు గోదావరి బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ వ్యతిరేకించే అవకాశం ఉండేది కాదు. పైగా ఏ నదీ పరీవాహక ప్రాంతంలోనైనా చిట్టచివరన వుండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కులు లభిస్తాయి. ఇది గుర్తిస్తే మంచిది

# జస్టిస్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు నిజమే!

## ముగ్గురు సభ్యుల ప్యానెల్ సంచలన నివేదిక



**న్యూఢిల్లీ, జూన్ 19:** జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో డబ్బు బయటపడిన మాట నిజమేనని తేలింది. ఇల్లు కాలిన సమయంలో డబ్బుల కట్టలను గుర్తించారు. ఈ క్రమంలో ఇది వాస్తమే అని ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నిర్ధారించింది. ఆయన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వేళ అధికారిక నివాసంలో పెద్ద సంఖ్యలో కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. దీనిపై ప్యానెల్ తాజాగా 60 పేజీల నివేదిక ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 14న ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఇది నిజమేనని ధ్రువీకరించిన త్రిసభ్య కమిటీ సంబంధిత నివేదికను సుప్రీంకోర్టుకు అందించింది. ఇందులో 30 తుగ్లక్ క్రిసెంట్ రోడ్డులోని న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నోట్ల కట్టలను గుర్తించడం వాస్తవమేనని పేర్కొంది. దీనికి ఆ సొమ్ములున్న స్టోరూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని అభిప్రాయపడింది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడించింది. అక్కడ అగ్నిప్రమాదంలో దగ్ధమైన నోట్లను మార్చి 15వ తేదీ తెల్లవారుజామున అక్కడినుంచి తొలగించడమే దీనికి బలమైన సాక్ష్యమని వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. తమకు లభించిన ఎలక్ట్రానిక్, ప్రత్యక్ష ఆధారాలను దృష్టిలో ఉంచుకొని సీజేఐ ఆరోపణలు నిజమేనని తేలుతోందని నివేదిక వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని అభిప్రాయపడింది. జస్టిస్ వర్మపై దర్యాప్తులో భాగంగా 10 రోజులపాటు 55 మంది సాక్షులను విచారించారు. వారి వాంగ్మూలాలను వీడియోలో చిత్రీకరించారు. ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ కుమార్తె దియా, ఆయన ప్రైవేటు కార్యదర్శి రాజేందర్‌సింగ్ కార్కి తదితరులను కూడా ప్యానెల్ విచారించింది. అగ్నిమాపక సిబ్బంది తమ నివేదికలో నోట్ల వివరాలు నమోదు చేయకుండా రాజేందర్‌సింగ్ అడ్డుకొన్నట్లు తెలిసింది. కానీ, ఆ ఆరోపణలను ఆయన తిరస్కరించారు.

# అమెరికా వీసోదయం

## విదేశీ విద్యార్థులకు అగ్రరాజ్యం గుడ్‌న్యూస్

## వీసా ఇంటర్వ్యూలను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటన

## సోషల్ మీడియా ఖాతాలను పరిశీలిస్తామని వెల్లడి

**వాషింగ్టన్, జూన్ 19:** అమెరికాలో చదువుల కోసం ఎదురుచూస్తున్న విదేశీ విద్యార్థులకు అగ్రరాజ్యం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇటీవల తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను మళ్లీ ప్రారంభించింది. అయితే, వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా తనిఖీ చేస్తామని వెల్లడించింది. ఈమేరకు అమెరికా విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ఏడాది మే చివరి వారం నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగును తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీకి అవసరమైన సామాజిక మాధ్యమ ఖాతాల పరిశీలనకు సన్నాహాలు చేస్తున్నామని, అందుకే వీసాల జారీని నిలిపివేశామని అప్పట్లో విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే తాజాగా సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది. ఈ సోషల్ మీడియా వెట్టింగ్‌తో తమ దేశంలోకి వచ్చేందుకు ప్రయత్నించే ప్రతి వ్యక్తిని పూర్తిగా పరిశీలించేందుకు వీలు లభిస్తుంది. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేయనున్నారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత




విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఉదాహరణకు.. ఎవరైనా విద్యార్థి తమ సామాజిక మాధ్యమ ఖాతాలో పాలస్తీనా జెండాను పోస్ట్ చేసినట్లయితే ఆ వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వారి వల్ల దేశ భద్రతకు ఏ ప్రమాదం లేదని నిర్ధరించుకున్న తర్వాతే వారిని అమెరికా విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతినిస్తారు. అప్పుడే వారికి విద్యార్థి వీసా లభిస్తుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమతమ సోషల్ మీడియా ప్రొఫైళ్ల ప్రైవేటు సెట్టింగ్స్‌ను మార్చుకుని 'పబ్లిక్' ఆప్షన్ పెట్టుకోవాలి' అని విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు.

# భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు



## మోడీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్

**వాషింగ్టన్,జూన్19:** భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. మోదీతో ఫోన్‌లో చర్చల అనంతరం కూడా ట్రంప్ తొలుత పాత పాటే పాడారు. 'మంచిది. నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోదీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు దీనిపై వెనక్కి తగ్గడం గమనార్హం.



# మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

## విదేశీ బాషలను దూరం పెట్టే రోజులూ వస్తాయి

## పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా వ్యాఖ్య

**న్యూఢిల్లీ, జూన్ 19:** మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి మూలాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

# చెరువులో దూకి యువతి ఆత్మహత్య

**హైదరాబాద్, జూన్ 19:** నగరంలోని మాదాపూర్ దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి సుష్మ(27) దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మాదాపూర్ పోలీసుల వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ అడ్డగుట్టలో సుష్మ నివాసముంటోంది. బుధవారం హైటెక్ సిటీలోని ఆఫీస్‌కి పని నిమిత్తం ఆమె వెళ్లింది. రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆఫీస్ మేనేజర్‌కు తండ్రి అంజయ్య కాల్ చేశారు. రాత్రి 10.30 గంటలకే ఆమె బయల్దేరినట్లు మేనేజర్ తెలిపారు. ఈ క్రమంలో దుర్గం చెరువులో ఓ యువతి మృతదేహం లభ్యమైంది. సుష్మ అత్త, మామలు అదనపు కట్నం కోసం వేధించారని, ఇటీవల ఆమె శారీరకంగా, మానసికంగా తీవ్రంగా బాధపడుతోందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మాదాపూర్ సీఐ కృష్ణ మోహన్ మీడియాతో మాట్లాడుతూ, 'కేసు నమోదు చేశాం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విచారణ కొనసాగుతోంది' అని తెలిపారు.

# పార్టీ అగ్రనేతలతో అభిప్రాయ భేదాలు నిజమే

**పార్టీ వేదికపైనే వాటి గురించి మాట్లాడుతా**

**విదేశీ పర్యటనపైనే ప్రధాని మోడీతో చర్చించాం**

**లాడెన్ విషయం మరచి పాక్‌తో అంటకాగుతున్న అమెరికా**

**మీడియాతో కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సంభాషణ**



**తిరువనంతపురం :** కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో కొందరితో తనకు భిన్నాభిప్రాయాలు ఉన్న మాట వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత శశి థరూర్ అంగీకరించారు. అయితే, వాటిని పార్టీ అంతర్గత సమావేశంలోనే చర్చిస్తానని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన ఓ అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించిన థరూర్.. ప్రధాని మోదీని కలిసిన సందర్భంలో పర్యటన గురించి తప్ప వేరే విషయాలేవీ చర్చించలేదని స్పష్టం చేశారు. పార్టీతో తనకు కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయని అంగీకరించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరైనా తనను సంప్రదించినప్పుడు ఈ విభేదాలను ప్రైవేట్‌గా చర్చిస్తానని థరూర్ అన్నారు. 'నేను గత 16 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో పనిచేస్తున్నాను. పార్టీతో కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయి.. నేను వాటిని పార్టీ లోపల చర్చిస్తాను. ఈ రోజు దాని గురించి మాట్లాడాలనుకోవడం లేదు. నేను కలుసుకుని మాట్లాడాలి, సమయం రావాలి, అప్పుడు దాని గురించి చర్చిస్తాను.' అని ఎంపీ థరూర్ తిరువనంతపురం లో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఇలా ఉండగా, ఈ నెల ప్రారంభంలో భారత ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ ఔట్ రీచ్ కార్యక్రమంలో శశిథరూర్ చురుగ్గా పాల్గొన్న సంగతి తెలిసిందే. అఖిలపక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తూ విదేశాలలో పహల్గాం దాడి, తర్వాత ఆపరేషన్ సిందూర్ తదితర పరిణామాల్ని.. ఉగ్రవాదంపై భారత స్టాండ్‌ను ప్రపంచానికి చాటి చెప్పారు శశిథరూర్. పలు దేశాల్లో పర్యటించి భారతదేశం మీద పాకిస్థాన్ చేస్తున్న పన్నాగాల్ని, కుట్రల్ని, భారత్ పడుతున్న ఇబ్బందుల్ని ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నం చేశారు. కాగా, జూన్ 10న, శశి థరూర్ ప్రధాని మోదీతో తన సమావేశాన్ని 'మంచి, ఉల్లాసమైన అనధికారిక' భేటీగా అభివర్ణించిన సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి మోదీ న్యూఢిల్లీలోని తన నివాసం 7 లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఆపరేషన్ సిందూర్ ఔట్ రీచ్ అఖిలపక్ష ప్రతినిధుల సభ్యులను కలిసిన అనంతరం శశి ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఇలా మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి శశిథరూర్ ఏకపక్షంగా మద్దతునిస్తూ అనేక ఎ÷-లాట్ ఫాంలలో మోదీ సర్కారుకి పూర్తి అనుకూలంగా మాట్లాడటం కాంగ్రెస్ నేతలకు మింగుడు పడడంలేదు. కొంతమంది కాంగ్రెస్ నాయకులైతే, శశిథరూర్‌ను భారతీయ జనతా పార్టీకి అధికార 'సూపర్ ప్రతినిధి' అని కూడా ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో విభేదాలు ఉన్నాయా అని విలేకరులు తాజాగా శశిథరూర్‌ని ప్రశ్నించారు. ఇక్కడ అసెంబ్లీ ఉప ఎన్నికలో ఓటింగ్ కొనసాగుతున్నందున ఇప్పుడు దాని గురించి మాట్లాడటం ఇష్టం లేదని థరూర్ మీడియాతో అన్నారు. 'పోలింగ్ కొనసాగుతున్నందున ఆ సమస్యల గురించి మాట్లాడటానికి ఇది సమయం కాదు, అక్కడ నా స్నేహితుడు గెలవాలని కోరుకుంటున్నాను.' అని శశిథరూర్ స్పష్టం చేశారు. అంతేకాదు, 'ప్రధానితో తాజా చర్చ.. ఎంపీల ప్రతినిధి బృందానికి సంబంధించిన విషయాలపై మాత్రమే జరిగిందని.. దేశానికి ఏదైనా సమస్య తలెత్తినప్పుడు, దేశంతో నిలబడటం మా బాధ్యత. దేశానికి నా సేవ అవసరమైనప్పుడు, నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని కూడా అని థరూర్ తేల్చి చెప్పేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్‌కు డొనాల్డ్ ట్రంప్ విందు ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించడంలో పాక్ పాత్రను అమెరికా మరచిపోకూడదన్నారు. 'వరల్డ్ ట్రేడ్ సెంటర్ దాడిలో ప్రధాన సూత్రధారి ఒసామా బిన్ లాడెన్ ఎపిసోడ్‌ను పాక్ బృందాన్ని కలిసిన కొంతమంది చట్టసభ సభ్యులు మరచిపోయినప్పటికీ అమెరికా ప్రజలు మాత్రం అంత తొందరగా మరచిపోలేరు. ఇటువంటి వ్యక్తి దొరికేవరకు.. ఓ ఆర్మీ క్యాంపు దగ్గర పాక్ దాచిపెట్టిన విషయాన్ని అమెరికన్లు అంత తొందరగా మరచిపోరు' అని శశిథరూర్ పేర్కొన్నారు. ఉగ్రవాదులకు శిక్షణాపరంగా, ఆర్థికంగా మద్దతు ఇవ్వకూడదనే విషయాన్ని పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా హెచ్చరించి ఉంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# తిరుమలలో ఆర్టీసీ ఉచిత బస్సులు

**ప్రారంభించిన టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి**



**తిరుమల :** తిరుమలలో శ్రీవారి రథాలకు తోడు ఉచితంగా ఆర్టీసీ బస్సులను నడుపనుంది. భక్తులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రి సర్కిల్ వద్ద గురువారం ఆయన జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. తిరుమలలో భక్తుల నుంచి ప్రైవేటు వాహనాల వారు అధికంగా డబ్బులు వసూలు చేయడాన్ని అరికట్టేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఏపీఎస్ ఆర్టీసీని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం.. తిరుమలలో బస్సులను ఉచితంగా నడిపేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషమయన్నారు. ఇందుకు ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఆర్టీసీ బస్సులు తిరుగుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి భక్తులను ఉచితంగా చేరవేస్తాయని వెల్లడించారు.

# ఇరాన్ అధినేత ఖొమేనీ హత్య సాధ్యమేనా?

**ఇజ్రాయిల్ దూకుడను ట్రంప్ అడ్డుకున్నాడా**

**ఖొమేనీ తరవాత ఇరాన్ భవిత్యవం ఏమిటి?**



**టెహ్రాన్,జూన్ 19 :** ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని హత్య చేయాలన్న ఇజ్రాయెల్ ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అడ్డుకున్నట్లుగా ఇటీవల పలు నివేదికలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్ చనిపోయిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ సైతం ఈ వార్తలను తోసిపుచ్చలేదు. సుప్రీం కమాండర్‌కు అనుకోని విధంగా ఏదైనా జరిగితే కొత్తగా బాధ్యతలు ఎవరు స్వీకరిస్తారనే చర్చ జరుగుతున్నది. ఇరాన్ రాజకీయాలు సంక్లిష్టంగా ఉన్నప్పటికీ నిపుణులు మాత్రం ఖమేనీ కుమారుడు అతని తర్వాత సుప్రీం లీడర్‌గా వచ్చేందుకు అవకాశం లేదని స్పష్టం చేస్తున్నారు. ఇటీవల 30 మంది ఇరానియన్ నిపుణులతో నిర్వహించిన బీబీసీ పర్షియన్ పోల్‌లో.. అయతుల్లా అలీ ఖమేనీ రెండో తనయుడు మోజ్‌తబా తన తండ్రి బాధ్యతలను చేపడుతాడని విశ్వసిస్తున్నట్లుగా తేలింది. కానీ, ఇరాన్ సొంత వ్యవస్థ అడ్డంకిగా మారే అవకాశం ఉంది. వంశపారంపర్య వారసత్వం ద్వారా అధికారాన్ని బదిలీ చేయాలన్న ఆలోచన 'ఇస్లాం వ్యతిరేకంగా' పేర్కొన్నారు. షాను తొలగించిన అయతుల్లా రుహోల్లా ఖమేనీ.. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది రాచరికం కంటే మెరుగైంది ఏమీ కాదన్నారు. ఈ విషయంలో ఆయన ఆలోచనలు ప్రసంగాలు, ఇతర రచనలను సేకరించిన 21-సంపుటాల సముదాయం సహిఫెయే ఇమామ్ ఖమేనీలో నమోదయ్యాయి. 1989లో ఖమేనీ తర్వాత సుప్రీం నాయకుడిగా మారిన ఖమేనీ.. వంశపారంపర్య పాలన ఇస్లామిక్ వ్యవస్థకు తగదని అన్నారు. ఇరాన్‌లో అయతుల్లా రుహోల్లా ఖమేని చిత్రం ప్రతిచోటా కనిపిస్తుంది. ఇరాన్ కరెన్సీ నోట్లు.. తరగతి గదులు.. ప్రభుత్వ భవనాల్లో ఆయన చిత్రం కనిపిస్తుంది. ఆయన 1979 ఇస్లామిక్ విప్లవానికి నాయకత్వం వహించారు. పాశ్చాత్య దేశాల మద్దతు ఉన్న షాను పదవి నుంచి తొలగించారు. అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ 1983 నివేదికలో.. ఖమేనీ ప్రభావం లేకుండా ఈ విప్లవం సాధ్యమయ్యేది కాదని పేర్కొంది. మతం-రాజకీయాలు విడదీయరానివని ఆయన భావించేవారు. ఇస్లాం అంటే రాజకీయాలని ఆయన ఓ సారి వ్యాఖ్యానించారు. ఆయనపై షియా విశ్వాసాల లోతైన ప్రభావం కనిపిస్తుంది. ఆయన తాత సయ్యద్ అహ్మద్ ముసావికి భారత్‌తో సంబంధాలున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీ పట్టణం ఆయన స్వస్థలం. 1979 ఇస్లామిక్ విప్లవానికి నాయకత్వం వహించిన ఖమేనీ తన తాత అహ్మద్ ఆధ్యాత్మిక మార్గం నుంచే ప్రేరణ పొందారు. అహ్మద్ భారతదేశం నుంచి ఇరాన్‌కు వెళ్లారు. ఖమేనీ ఆ తర్వాత ఇరాన్ దేశ మొదటి సుప్రీం నాయకుడు అయ్యాడు. ఇరాన్‌ను దైవపరిపాలనా రాజ్యంగా మార్చాడు. అహ్మద్ తన భారతీయ మూలాలను ప్రతిబింబించడానికి 'హిందీ' అనే పేరును తన పేరులో కలిపి పెట్టుకున్నాడు. అహ్మద్ 1830లో బారాబంకీని వదిలి వెళ్లాడు. ఆయన తండ్రి దిన్ అలీ షా 1700లో మధ్య ఇరాన్ నుంచి భారతదేశానికి ప్రయాణించాడు. 1800 ప్రాంతంలో జన్మించిన అహ్మద్.. మొఘల్ సామ్రాజ్యం పతనం తర్వాత భారతదేశంలో బ్రిటిష్ నియంత్రణ పెరుగుతున్న సమయంలో లక్నో నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న బారాబంకీ సమీపంలోని కింటూరు గ్రామంలో పెరిగాడు. ఇస్లాంకు పునరుజ్జీవనం అవసరమని.. ముస్లింలు సమాజంలో తమ స్థానాన్ని తిరిగి పొందాలని నమ్మిన ముస్లిం ప్రముఖుల్లో ఒకడు. ఆయన షియా మత గురువు. 1800 ప్రారంభంలో భారతదేశం నుంచి ఇరాక్‌కు బయలుదేరాడు. ఆ సమయంలో పర్షియా పేరుతో పిలువబడ్డాడు. 1830లో నజాఫ్‌లోని అలీ సమాధిని సందర్శించాడు. 1834 నాటికి ఇరానియన్ పట్టణమైన ఖోమిన్‌కు వెళ్లి ఒక ఇల్లు కొనుక్కున్నాడు. అక్కడే కుటుంబాన్ని ప్రారంభించాడు. ఆయన ప్రయాణం తన మతంపై నమ్మకంతో దాన్ని వ్యాప్తి చేయాలనే కోరిక ఉండేది. ఖోమిన్‌లో ఆయన మూడుసార్లు వివాహం చేసుకున్నాడు. ఆయనకు ఐదుగురు సంతానం. వారిలో ఒకరు రుహోల్లా ఖోమినీ తండ్రి మోస్తఫా. ఆయన 1902లో జన్మించాడు. అహ్మద్ హిందీ 1869లో తుదిశ్వాస విడిచారు. ఖమేనీ పుట్టడానికి చాలా కాలం ముందే అహ్మద్ హిందీ మ-రణించినప్పటికీ.. కుటుంబ విలువలు, విశ్వాసం సుప్రీం లీడర్ ఖమేనీ ద్వారా ఇరాన్ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించాయి.

# ఇరాన్ అణు స్థావరాలు దెబ్బతిన్నాయా?

**ఇజ్రాయిల్ దాడులతో అణు ప్రమాదం ఉందా**



**టెహ్రాన్,జూన్ 19 :** ఇరాన్ అణ్వాయుధ ప్రణాళికలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగిస్తోంది. ఇప్పటికే దాడుల్లో ఇరాను ముఖ్యులు హతమయ్యారు. ఖొమేనిని కూడా అంతమొందిస్తామని అంటున్నారు. ఇకపోతే పలు యురేనియం శుద్ధి కేంద్రాలను ఐడీఎఫ్ ధ్వంసం చేసింది. అయితే.. అణు బాంబుల తయారీ కోసం టెహ్రాన్‌కు ఉన్న అన్ని వనరులను సమూలంగా నాశనం చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా అరాక్ హెవీ వాటర్ రియాక్టర్ ప్రాంతాన్ని ఖాళీ చేయాలంటూ ఐడీఎఫ్ పోస్ట్ పెట్టడం గమనార్హం. ఆ తర్వాత కాసేపటికే అక్కడ ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ ప్లాంట్ ఉపగ్రహ చిత్రాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ అక్కడి ప్రజలకు ఐడీఎఫ్ వార్నింగ్ ఇచ్చింది. ఆ రియాక్టర్ సమీపంలోని ప్రజలు తక్షణమే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని హెచ్చరించింది. ఈ పోస్ట్ చేసిన కొన్ని గంటలకే అరాక్ హెవీ వాటర్ రియాక్టర్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. అయితే, ప్రస్తుతానికి అక్కడ రేడియేషన్ ప్రమాదం ఏదీ లేదని తెలుస్తోంది. అరాక్ హెవీ వాటర్ రియాక్టర్.. టెహ్రాన్‌కు నైరుతి దిశగా 250 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ హెవీ వాటర్‌ను న్యూక్లియర్ రియాక్టర్లు చల్లబర్చేందుకు ఉపయోగిస్తారు. అయితే ఈ ప్రక్రియలో ప్లూటోనియం ఉప ఉత్పత్తిగా లభిస్తుంది. దీన్ని అణ్వాయుధాల తయారీలోనూ వినియోగిస్తారు. అంటే.. శుద్ధి చేసిన యురేనియం లేకుండానే అణుబాంబును అభివృద్ధి చేసేందుకు ఇరాన్‌కు ఉన్న ప్రత్యామ్నాయ మార్గం ఇది. 2015లో ప్రపంచదేశాలతో కలిసి ఇరాన్ అణుఒప్పందంపై సంతకం చేసింది. ఆ ఒప్పందానికి అనుగుణం గానే 2019లో హెవీ వాటర్ రియాక్టర్ సెకండరీ సర్క్యూట్‌ను టెహ్రాన్ ప్రారంభించింది. అప్పట్లో ఈ అరాక్ రియాక్టర్‌ను రీడిజైన్ చేసేందుకు ఇరాన్‌కు బ్రిటన్ సాయం చేసింది. ప్లూటోనియం ఉత్పత్తిని పరిమితం చేసేలా దీన్ని పునర్‌నిర్మించేందుకు సన్నాహాలు జరిగాయి. అయితే, ఇరాన్ మాత్రం దీనికి విరుద్ధంగా ప్లూటోనియం ఉత్పత్తిని పెంచుతున్నట్లు తెలిసింది. సాధారణంగా ఈ కార్యక్రమాలపై ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇం) ఇన్‌స్పెక్టర్ల నిఘా ఉంటుంది. కానీ, ఇరాన్ వీరిపై ఆంక్షలు విధించడంతో.. హెవీ వాటర్ రియాక్టర్ కేంద్రం సామర్థ్యాలపై అంచనాల్లేకుండా పోయాయని ఐఏఈఏ వెల్లడించింది.

# ఇంజనీరింగ్ కాలేజీల ఫీజు పెంపు లేనట్లే

**ఇతర రాష్ట్రాల్లో ఫీజులపై అధ్యయనం**



**హైదరాబాద్,జూన్ 19 :** ఈ విద్యా సంవత్సరం 2025-26 ఇంజనీరింగ్ కాలేజ్ ల ఫీజు పెంపు లేనట్టే.. పాత ఫీజులనే కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఫీజుల పెంపు విషయంలో కాలేజీలు ఇచ్చిన రిపోర్టులు, కాలేజీల్లో ఉన్న వసతులై అధ్యయనం చేసేందుకు సబ్ కమిటీ వేయాలని నిర్ణయం తీసుకుంది. గతంలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఇచ్చిన రిపోర్టును స్టడీ చేయాలని ప్లాన్ చేస్తుంది. అన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న తరవాతే ఫీజుల పెంపుపై సహేతుకంగా ముందుకు వెళ్లాలని డిసైడ్ అయింది. ఇక, అధ్యయనం చేసి ఫీజులు ఖరారు చేసేందుకు టైమ్ పడుతుంది.. ఆగస్టు 14వ తేదీలోపు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించాల్సి ఉన్న నేపథ్యం లో.. పాత ఫీజులతోనే ప్రస్తుతం ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. అయితే, ఇంజనీరింగ్ కాలేజీలో ఫీజుల నిర్ధారణ హేతుబద్ధంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పటి వరకు ప్రస్తుతం ఉన్నా ఫీజులను కొనసాగించాలని పేర్కొనింది. ఇతర రాష్ట్రాల్లో ఫీజులు ఎలా ఉన్నాయో అనే దానిపై అధ్యయనం చేయనుంది. ఇతర రాష్ట్రాలకు బృందాలను పంపనుంది. అక్కడ ఫీజుల నిర్ధారణ ఎక్స్ పర్ట్ టీమ్స్ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించనున్నాయి. కమిటీల రిపోర్ట్ తరవాత గైడ్ లైన్స్ ను ప్రభుత్వం రూపొందించనుంది. ఫీజుల పెంపు క్రైటీరియా, పద్ధతులను ÷నైల్ చేసి అడ్మిషన్స్, ఫీజుల నియంత్రణ కమిటీకి సమర్పించే అవకాశం ఉంది. ంఈఖీఅ గైడ్ లైన్స్ లో మార్పులు చేర్పులు చేసే ఛాన్స్ ఉంది. ంఈఖీఅ కూడా ఫీల్డ్ విజిట్ చేసే విధంగా నిబంధనలు మార్చనుంది. కొత్త రూల్స్ ప్రకారం ఫీజుల నిర్ధారణ జరిగే వరకు ప్రస్తుతం ఉన్న ఫీజులనే కొనసాగించాలని నిర్ణయించారు. త్వరలోనే అధికారిక ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనుంది. ఫీజుల పెంపు లేకపోతే కొన్ని కాలేజీలు కోర్టు వెళ్లే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ఇక, ఫీజుల నిర్ధారణ హేతుబద్ధంగా జరగడం లేదని ప్రభుత్వం వాదిస్తుంది. ఆమోదయోగ్యంగా, వాస్తవాలకు దగ్గరగా ఉండడం లేదని పేర్కొనింది. కొన్ని కాలేజీల్లో 90 శాతం ఫీజు పెంచారు.. ఖర్చు ఎంత అనేదానిపై స్పష్టత ఇవ్వలేదు.. లాభాపేక్ష లేకుండా విద్యను అందించాలి.. 10 శాతం వరకు లాభం ఒకే అని తెలిపింది. కొన్ని కాలేజీలు అడ్వటంల్గ÷జ్మెంట్ కోసం10 లక్షలు ఖర్చు పెట్టాయి.. యాడ్స్ కు విద్యార్థులకు ఏమీ సంబంధం అని ప్రశ్నించింది. స్టూడెంట్స్ ఫీజు రీయింబర్స్మెంట్ కోసమే కొన్ని కాలేజీలు నడుస్తున్నాయని తెలిపింది. కొన్ని కాలేజీల్లో 80 శాతం విద్యార్థులు ప్రభుత్వ ఫీజుల మీదనే చదువుతున్నారు.. ంఈఖీఅ ఫీల్డ్ విజిట్ చేయకుండానే ఫీజుల నిర్ధారణ చేయడం కరెక్ట్ కాదు అని వాదిస్తుంది. వసతులు లేవు, ఫ్యాకల్టీ లేదు.. కొన్ని కాలేజీల్లో విద్యార్థులు కూడా లేరు.. ఇలాంటి పరిస్థితుల్లో ఏది పరిగణనలోకి తీసుకోకుండా కాలేజీలు ఇచ్చే ఆడిట్ రిపోర్టుల పైనే ఫీజుల పెంపు ఎలా అంగీకరిస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

# కెంపెగౌడ విమానాశ్రయానికి బాంబడు బెదరింపు

**బెంగళూరు, జూన్ 19 :** బెంగళూరు లోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం సెక్యూరిటీ సిబ్బందికి బాంబు బెదిరింపు రావడంతో గురువారం భద్రతా చర్యలు మరింత పెంచి కట్టుదిట్టం చేశారు. బుధవారం రాత్రి ఉగ్రవాదుల పేరున ఈమెయిల్ ద్వారా బెదిరింపు వచ్చిందని అధికార వర్గాల ద్వారా తెలిసింది. విమానాశ్రయంలో రెండు బాంబులు ఎ÷-లాన్ ఎ, ఎ÷-లాన్ బి ప్రకారం అమర్చినట్టు, ఒకటి విఫలమైతే రెండోది పనిచేస్తుందని హెచ్చరిక అందింది. అలాగే విమానాశ్రయం టాయిలెట్ పైపులైన్ లోపల పేలుడు పరికరాన్ని అమర్చినట్టు బెదిరించారు. విమానాశ్రయం అంతా పూర్తిగా భద్రతా సంస్థలు తనిఖీ చేశాయని, ఎలాంటి పేలుడు పదార్థాలు కనిపించలేదని సెక్యూరిటీ సంస్థలు వెల్లడించాయి. ఇ మెయిల్ ఐడి పంపిన నిందితునిపై కేసు నమోదు చేశారు. ప్రాథమిక దర్యాప్తు జరుగుతోంది.

# గాడియం స్కూల్‌కు బాంబు బెదిరింపు

**ఇమెయిల్‌పై పోలీసుల విచారణ**

**హైదరాబాద్,జూన్ 19 :** హైదరాబాద్ సమీపంలోని గాడియం ఇంటర్నేషనల్ స్కూలుకు గురువారం బాంబు బెదిరింపులు వచ్చాయి. మధ్యాహ్నం సమయంలో స్కూల్ ఆవరణలో బాంబు పెట్టినట్టు స్కూల్ యాజమాన్యానికి ఈ-మెయిల్ వచ్చినట్లు తెలుస్తుంది. అప్రమత్తమైన యాజమాన్యం స్థానిక పోలీసులకు సమాచారం అందించగా.. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు, బాంబు స్క్వాడ్ స్కూల్‌కు చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. స్కూల్‌లోని విద్యార్థులు, సిబ్బందిని మొత్తం ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దాదాపు 3 గంటల పాటు తనిఖీలు చేసిన తర్వాత ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాలేదని పోలీసులు వెల్లడించారు. అయితే, ఈ బెదిరింపు మెయిల్ కేవలం ఆకతాయిలు చేసిన పనిగా పోలీసులు తేల్చారు. ఈ-మెయిల్ పంపిన వ్యక్తులను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం విచారణ కొనసాగిస్తుంది. ఈ ఘటన స్కూల్ యాజమాన్యాన్ని, స్టూడెంట్స్ తల్లిదండ్రులను తీవ్ర భయాందోళనకు గురి చేసింది. అయితే, బాంబు బెదిరింపు మెయిల్ వచ్చిన సమయంలో స్కూల్ లో 4 వేల మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. ఇక, పోలీసులు సకాలంలో స్పందించడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం పేర్కొనింది.

# అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ ఆవిష్కరణ

భారత్ ఇంగ్లండ్ మధ్య జరిగే టెస్ట్ క్రికెట్ సిరీస్ కు ఐసీసీ అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీగా నామకరణం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రతిష్టాత్మక ట్రోఫీని జేమ్స్ ఆండర్సన్ , సచిన్ టెండూల్కర్‌లు ఆవిష్కరించారు. తమ పేరుతో ఇస్తున్న ట్రోఫీని చూసి ఇద్దరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ ట్రోఫీకి కొత్త నామకరణం చేయాలని ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు మరియు భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్ణయించగా.. టెస్ట్ క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్(టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు - 15,921), జేమ్స్ అండర్సన్ (టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన పేసర్ - 704)ల సేవలను గౌరవిస్తూ వారిద్దరి పేర్లు కలిసి వచ్చేలా పెట్టారు.

గతంలో ఈ సిరీస్‌ను ఇంగ్లండ్‌లో 'పటౌడీ ట్రోఫీ', భారత్‌లో 'ఆంథోనీ డి మెల్లో ట్రోఫీ'గా పిలిచేవారు. అయితే జూన్ 14న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ సందర్భంగా లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ఈ ట్రోఫీని ఆవిష్కరించాల్సి ఉన్నప్పటికీ అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం నేపథ్యంలో, నేటికి వాయిదా వేశారు. కాగా ఈ సిరీస్ జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌లోని హెడింగ్లీ (లీడ్స్) వేదికగా ప్రారంభమవుతుంది.





## బెన్ స్టోక్స్ పునరాగమనం

### తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు ప్రకటన

ఇండియాతో ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్టుకు ప్లేయింగ్ లెవన్ ను అనౌన్స్ చేసింది. మ్యాచ్ కు రెండు రోజులు ముందుగానే తుది జట్టును ప్రకటించి, ముందంజలో నిలిచింది. అందరి అంచనాలకు తగినట్లుగానే ఈ తుదిజట్టు ఉండటం విశేషం. ఇక రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ చాలా కాలం తర్వాత పునరాగమనం చేశాడు. అతను రావడంతో జట్టులో సమతూకం వచ్చింది. ఇక జట్టు విషయానికొస్తే ఓపెనర్లుగా విధ్వంసక ప్లేయర్లు జాక్ క్రాలీ, బెన్ డకెట్ ఆడతారు. వీరిద్దరూ ఇటివల సూపర్ ఫామ్ లో ఉన్నారు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన నాలుగు రోజుల టెస్టులో మంచి భాగస్వామ్యాలతో మ్యాచ్ ను మలుపు తిప్పారు. ముఖ్యంగా డకెట్.. అటు వైట్ బాల్ తో పాటు, ఇటు రెడ్ బాల్ తో నూ ఆకట్టుకుంటున్నాడు. క్రాలీ కూడా పెద్ద ఇన్నింగ్స్ ఆడతాడనే తన పేరును నిలబెట్టుకుంటున్నారు. వీరిద్దరూ ఓపెనింగ్ లో మంచి భాగస్వామ్యం అందించాలని టీమ్ మేనేజ్మెంటో కోరుకొంటోంది. నెం.3లో ఒల్లీ పోప్, ఆ తర్వాత వరుసగా మాజీ కెప్టెన్ జో రూట్, హేరీ బ్రూక్, బెన్ స్టోక్స్, జామీ స్మిత్ బరిలోకి దిగుతారు. నిజానికి నెం.3లో ఆర్సీబీ స్టార్ జాకబ్ బెతెల్ కు అవకాశం కల్పించాలని భావించినా, అనుభవానికి పెద్ద పీట వేస్తూ, పోప్ ను ఆడిస్తున్నారు. ఇక నాలుగో నెంబర్లో దిగ్గజ ప్లేయర్ రూట్ ఆడుతున్నాడు. తను కూడా సూపర్ ఫామ్ లో ఉన్నాడు. గతనెలలో జింబాబ్వేపై మంచి ప్రదర్శన కనబర్చాడు. ఆ తర్వాత బ్రూక్ కూడా సత్తా చాటాలని భావిస్తున్నాడు. టెస్టులను కూడా టీ20 తరహాలో ఆడే బ్రూక్.. సొంతగడ్డపై తన పదును చూపించాలని భావిస్తున్నాడు. స్టోక్స్ తిరిగి రావడంతో అటు మిడిలార్డర్ బ్యాటర్ గానూ, ఇటు ఐదో బౌలర్ గానూ సేవలందించగలడు. తన రాక ఇంగ్లాండ్ కి ఎంతో పెద్ద ప్లస్ పాయింట్. ఆ తర్వాత జేమీ స్మిత్ ..వికెట్ కీపర్ బ్యాటర్ గా సేవలందించనున్నాడు. వైట్ బాల్ క్రికెట్లో డకెట్ తో కలిసి ఓపెనింగ్ చేసిన స్మిత్.. టెస్టుల్లో మాత్రం ఏడో స్థానంలో బరిలోకి దిగుతాడు. ఇక ఆల్ రౌండర్ క్రిస్ వోక్స్ అందుబాటులోకి రావడంతో బ్యాటింగ్ లో డెప్త్ పెరిగింది. గాయం కారణంగా డిసెంబర్ నుంచి ఆటకు దూరమైన వోక్స్ తిరిగి జట్టులోకి వచ్చాడు. పేసర్లుగా బైడెన్ కార్స్, జోష్ట టంగ్ బరిలోకి దిగుతారు. ఇక ఏకైక స్పిన్నర్ గా షోయబ్ బషీర్ ఆడతాడు. గాయాలతో రెగ్యులర్ పేసర్లు జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్ దూరం కావడం ఇంగ్లాండ్ కు కాస్త మైనస్ పాయింట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.

భారత్ తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ ప్లేయింగ్ లెవన్:

స్టోక్స్ (కెప్టెన్), డకెట్, క్రాలీ, పోప్, రూట్, బ్రూక్, స్మిత్, వోక్స్, టంగ్, కార్స్, బషీర్.

## గిల్‌క్రిస్ట్ వివాదాస్పద వ్యాఖ్యలు

### క్షమాపణలు చెప్పాలని సోషల్ మీడియాలో డిమాండ్



టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. జైస్వాల్‌ను కుక్కతో పోల్చాడు. ఈ వ్యాఖ్యలపై భారత అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జైస్వాల్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు. యశస్వి జైస్వాల్ ఆటతీరును కొనియాడుతూ గిల్‌క్రిస్ట్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా వెళ్లిన విషయం తెలిసిందే. శుక్రవారం నుంచి లీడ్స్ వేదికగా మొదలయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌కు కూడా తెరలేవనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌ను ఉద్దేశించి మాట్లాడిన ఆడమ్ గిల్‌క్రిస్ట్.. యశస్వి జైస్వాల్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియాకు జైస్వాల్ కీలకంగా మారుతాడని, అతను టీమిండియా తదుపరి స్టార్ అని కొనియాడాడు. అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా మిచెల్ స్టార్క్‌తో జైస్వాకు జరిగిన మాటల యుద్ధాన్ని ప్రస్తావిస్తూ 'ప్రతీ కుక్కకూ ఓ రోజు వస్తుంది'అనే సామెతను ఉపయోగించాడు. ఆ రోజు స్టార్క్‌పై జైస్వాల్ పైచేయి సాధించి అద్భుతంగా ఆడాడని, అది అతని రోజని గిల్‌క్రిస్ట్ చెప్పుకొచ్చాడు. యశస్వి జైస్వాల్.. టీమిండియా తదుపరి సూపర్ స్టార్. విదేశాల్లో ఎలా ఆడాలో భారత ఆటగాళ్లకు చూపించాడు. ఓవర్‌సీస్ కండిషన్స్‌లో అతను ఇంకాస్త మెరుగైన ప్రదర్శన చేయాలి. క్రీజులో ఎక్కువ సమయం గడపాలి. ఓపికగా బ్యాటింగ్ చేయాలి. ఇంగ్లండ్ పర్యటనలో మెరుగ్గా రాణిస్తాడని ఆశిస్తున్నా. ఆస్ట్రేలియా పర్యటనలో స్టార్క్-జైస్వాల్ మధ్య నెలకొన్న వివాదం క్రికెట్ పరంగా మంచిదే. ఆటలో ఇలాంటి ఘటనలు సహజం. ప్రతీ కుక్కకూ ఒక రోజు వస్తుంది. ఆ రోజు జైస్వాల్‌ది. అందుకే ఆ రోజు స్టార్క్‌తో పాటు ఆసీస్‌పై అతను ఆధిపత్యం చెలాయించాడు. ఆ తర్వాతి మ్యాచ్‌ల్లో స్టార్క్ పుంజుకొని యశస్వి జైస్వాల్‌ను ఔట్ చేశాడు. భవిష్యత్తులో జైస్వాల్ మరింత మెరుగువుతాడు. అతని బ్యాటింగ్ మెరుపులే.. అతను ఎంత ప్రతిభావంతుడనే విషయాన్ని తెలియజేస్తాయి.'అని గిల్ క్రిస్ట్ చెప్పుకొచ్చాడు. జైస్వాల్‌పై గిల్ క్రిస్ట్ ప్రశంసల జల్లు కురిపించినా.. 'ప్రతి కుక్కకూ ఒక రోజు వస్తుంది'అనే ప్రతికూల సామెతను ఉపయోగించాడు. ఎందుకంటే ఈ సామెతను సాధారణంగా ఎవరికైనా ఒక్కసారి విజయం దక్కిందని, అది ఎప్పుడూ ఉండదని సూచించడానికి ఉపయోగిస్తారు. ఈ క్రమంలోనే గిల్‌క్రిస్ట్‌పై ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నెట్స్‌లో గాయపడిన కరుణ్ నాయర్

### తొలి టెస్ట్‌కు దూరమయ్యే అవకాశాలు



ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ ప్రారంభానికి ముందే టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ కరుణ్ నాయర్ నెట్స్‌లో గాయపడినట్లు తెలుస్తోంది. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రసిధ్ కృష్ణ వేసిన బంతి కరుణ్ నాయర్‌కు బలంగా తాకినట్లు సమాచారం. దీంతో అతని పక్కటెముకలకు గాయమైందని వార్తలు వస్తున్నాయి. ఈ గాయం ధాటికి అతను ఇబ్బంది పడ్డాడని, ఆ తర్వాత మరోసారి బ్యాటింగ్ చేశాడని తెలుస్తోంది. అయితే గాయం తీవ్రత ఎక్కువైతే అతను తొలి టెస్ట్‌కు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో టీమిండియాకు కరుణ్ నాయర్ చాలా కీలకం. అతనికి కూడా ఈ సిరీస్ చాలా ముఖ్యం. 8 ఏళ్ల తర్వాత అతను మళ్లీ టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. కరుణ్ నాయర్ చివరిసారిగా 2017లో టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఈ మధ్య దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన కరుణ్ నాయర్.. సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో టీమిండియా పిలుపును అందుకున్నాడు. కౌంటీ క్రికెట్ ఆడిన అనుభవం కూడా ఉండటంతో సెలెక్టర్లు అతనికి అవకాశం ఇచ్చారు. 2023, 2024 కౌంటీ ఛాంపియన్‌షిప్ సీజన్లలో నార్తంప్టన్ షైర్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 10 మ్యాచ్‌ల్లో 736 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ కూడా ఉంది. రంజీ ట్రోఫీలో విదర్భ తరఫున 16 ఇన్నింగ్స్‌ల్లో 863 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలతో పాటు రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. విజయ్ హజారే ట్రోఫీలో 8 ఇన్నింగ్స్‌ల్లో 779 పరుగులు చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ 6 ఇన్నింగ్స్‌ల్లో 255 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శనతో ఐపీఎల్ 2025 సీజన్‌లో కూడా అవకాశం అందుకున్న కరుణ్ నాయర్.. మెరుగైన ప్రదర్శన చేశాడు. ఇంగ్లండ్ పర్యటనలో భారత్-ఏ తరఫున ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించి సూపర్ జోష్‌లో ఉన్నాడు. లీడ్స్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌లో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేయాలంటే.. కరుణ్ నాయర్ ఆడటం కీలకం. ఈ క్రమంలోనే అతని గాయం వార్తలు అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

## శ్రీలంక- బంగ్లాదేశ్ మధ్య ఆసక్తిగా టెస్టు

శ్రీలంక, బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న టెస్టు మ్యాచ్ మూడో రోజు ముగిసే సరికి మొదటి ఇన్నింగ్స్‌లో లంకేయులు 127పరుగులు వెనకబడి ఉంది. ఏంజెలో మాథ్యూస్ ఈ టెస్టు సిరీస్ తర్వాత రిటైర్ కాబోతున్నాడు. అందుకే శ్రీలంక టీం ఈ టెస్టు సిరీస్‌ను చాలా ఎమోషన్‌తో ఆడుతోంది. ఇవాళ శ్రీలంక తన మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన కాసేపటికే బిగ్ షాక్ తగిలింది. లాహిరు ఉదర వికెట్‌ను కేవలం 41 పరుగుల వద్ద లంక కోల్పోయింది. పాతుం నిస్సంకకు దినేష్ చండీమల్ అండగా నిలబడ్డాడు. ఇద్దరు మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కుదురుగా ఆడుతూ నిస్సంకా సెంచరీ చేస్తే దినేష్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శ్రీలంక స్ట్రాంగ్ అవుతున్న క్రమంలోనే నయీం హాసన్ పెద్ద దెబ్బ తీశాడు. దినేష్‌ను బోల్తా కొట్టించాడు. 119 బంతులు ఎదుర్కొన్న దినేష్ 54 పరుగులు చేశాడు. అతని తర్వాత ఏంజెలో మాథ్యూస్ వచ్చి ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నప్పటికీ నిస్సంకా మాత్రం వెనక్కి తగ్గలేదు. 150 పరుగులు చేశాడు. ఇలా నిస్సంక, మాథ్యూస్ మధ్య భారీ భాగస్వామ్యం నమోదు అవుతున్న క్రమంలో బంగ్లాదేశ్ మరో దెబ్బ తీసింది. 293 పరుగుల వద్ద మాథ్యూస్‌ను మొమినల్ హక్ బోల్తా కొట్టించాడు. దీంతో ఆఖరి టెస్టు మ్యాచ్ ఆడుతున్న మాథ్యూస్ భారీ ఇన్నింగ్స్ ఆడకుండానే పెవిలియన్ బాట పట్టాడు. తర్వాత నిస్సంకను కూడా హాసన్ మహ్మద్ బౌల్డ్ చేశాడు. ప్రస్తుతం క్రీజ్‌లో మెండీస్, ధనంజయ్ డి సెల్వా ఉన్నారు. శ్రీలంక మొదటి ఇన్నింగ్స్‌లో ఇంకా 127 పరుగుల వెనుకబడి ఉంది. బంగాదేశ్ తరఫున బౌలర్లు నహీద్ రానా మినహా మిగిలిన బౌలర్లు చెరో వికెట్ తీశారు. అంతకు ముందు బంగ్లాదేశ్ 9 వికెట్ల నష్టానికి 484 పరుగులతో మూడో రోజు ఇన్నింగ్స్ ప్రారంభించింది. హాసన్ మహ్మద్, నహిద్ రానా క్రీజ్‌లో ఉన్నారు. రెండ ఓవర్ల తర్వాత శ్రీలంక బౌరల్ ఫెర్నాండో రానాను అవుట్ చేయడంతో బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్ ముగిసింది. మొత్తంగా 153 ఓవర్లు ఆడిన బంగ్లాదేశ్ 495 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్‌లో నజ్ముల్ హుసేన్, శాంటో ముష్ఫికర్ రహీమ్, లిట్టన్ దాస్ అద్భుతంగా రాణించడంతో ఫైటింగ్ స్కోర్‌ను శ్రీలంక ముందు ఉంచగలిగారు. నజ్ముల్ హుసేన్‌శాంటో 148 పరుగులు, ముష్ఫికర్ రహీమ్ 163 పరుగులు చేశాడు. లిట్టన్ దాస్ మరోసారి తన సెంచరీని మిస్ అయ్యాడు. 90 పరుగులు వద్ద అవుట్ అయ్యాడు. ఈ ముగ్గురు మినహా మిగతా బంగ్లా బ్యాట్స్‌మెన్ ఎవరూ రాణించలేదు. శ్రీలంక బౌలర్లో అసితా ఫెర్నాండో నాలుగు వికెట్లు తీసుకుంటే, మిలన్ రత్నాయకే, తరిందు రత్నాయకే చెరో మూడు వికెట్లు తీసుకున్నారు.

## సన్‌రైజర్స్ జట్టులో కీలక మార్పులు!

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్‌ఆర్‌హెచ్) తీవ్రంగా నిరాశపర్చింది. డిఫెండింగ్ రన్నరప్‌గా భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే ఇంటిదారిపట్టింది. తమకే సాధ్యమైన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సీజన్‌ను ప్రారంభించిన సన్‌రైజర్స్.. అనూహ్యంగా వరుస పరాజయాలతో చతికిలపడింది. చివర్లో పుంజుకొని హ్యాట్రిక్ విజయంతో ఈ సీజన్‌ను ముగించింది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 6 గెలవడంతో పాటు ఓ మ్యాచ్ రద్దవ్వడంతో 13 పాయింట్స్ సొంతం చేసుకొని 6వ స్థానంతో సరిపెట్టుకుంది. మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, ట్రావిస్ హెడ్, ప్యాట్ కమిన్స్, జీషన్ అన్సారీలు అంచనాలకు తగ్గట్లు ఆడలేకపోయారు. ముఖ్యంగా మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి వైఫల్యం సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో వచ్చే ఏడాదికి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కీలక మార్పులు చేసే అవకాశం ఉంది. జట్టు బలహీనతలను అధిగమించేందుకు భారంగా మారిన ఆటగాళ్లను వేలంలోకి వదిలేసే ఛాన్స్ ఉంది. స్పెషలిస్ట్ స్పిన్నర్ కోటాలో రూ. 2.40 కోట్లకు కొనుగోలు చేసిన ఆడమ్ జంపా ఆరంభంలోనే గాయంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అతని గైర్హాజరీ సన్‌రైజర్స్ విజయవకాశాలపై ప్రభావం చూపింది. అతను ఈ సీజన్‌లో 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 2 వికెట్లు పడగొట్టాడు. ఓవర్‌సీస్ ప్లేయర్ అయిన జంపాను వదిలేసి ఐపీఎల్ 2026 మినీవేలంలో దేశవాళీ స్పిన్నర్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ తీసుకునే అవకాశం ఉంది. మరో స్పెషలిస్ట్ స్పిన్నర్ రాహుల్ చాహర్ కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ కొంపముంచాడు. రూ. 3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన చాహర్ పేలవ ఫామ్‌తో తుది జట్టులో చోటే దక్కించుకోలేకపోయాడు. ఒకే ఒక్క మ్యాచ్ ఆడి ఒక్క ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. అతని వైఫల్యం కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ అవకాశాలను దెబ్బతీసింది. రాహుల్ చాహర్‌ను కూడా ఆరెంజ్ ఆర్మీ వదులుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు రాహుల్ చాహర్ దేశవాళీ ప్రదర్శనపై ఈ నిర్ణయం ఆధారపడి ఉంటుంది. మూడో స్పెషలిస్ట్ స్పిన్నర్ జీషన్ అన్సారీ తన తొలి మ్యాచ్‌లోనే మూడు వికెట్లు తీసి ఆశలు రేకెత్తించాడు. కానీ ఆ తర్వాత ఆ జోరును కొనసాగించలేకపోయాడు. 10 మ్యాచ్‌ల్లో 9.84 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. అతని వైఫల్యం కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ కొంపముంచింది. అయితే రూ. 40 లక్షలకే జీషన్ అన్సారీని కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. రిలీజ్ చేసే ముందు అతని ఫామ్‌ను పరిగణలోకి తీసుకునే ఛాన్స్ ఉంది. %జ%ఫినిషర్‌గా జట్టుకు ఉపయోగపడుతాడని భావించి రూ. 3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన అభినవ్ మనోహర్ కూడా దారుణంగా విఫలమయ్యాడు. ఆరంభంలో వరుస మ్యాచ్‌ల్లో అవకాశం కల్పించినా అతను సద్వినియోగం చేసుకోలేకపోయాడు. 8 మ్యాచ్‌ల్లో 12.20 స్ట్రైకరేట్‌తో 61 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో భారత బ్యాటర్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ తీసుకునే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో మహమ్మద్ షమీని రూ. 10 కోట్ల భారీ ధరకు సన్‌రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేసింది. షమీ కోసం సుదీర్ఘ కాలంగా జట్టుకు ఆడిన భువనేశ్వర్ కుమార్‌ను కూడా వదులుకుంది. కానీ షమీ ఈ సీజన్‌లో తీవ్రంగా నిరాశపరిచాడు. 9 మ్యాచ్‌లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. వరుస అవకాశాలు ఇచ్చినా షమీ ప్రదర్శన మెరుగవ్వకపోవడంతో అతన్ని తుది జట్టు నుంచి తప్పించి బెంచ్‌కే పరిమితం చేశారు. షమీ లేని 5 మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ మూడు విజయాలు నమోదు చేసింది. పైగా షమీ వయసు కూడా పైబడటంతో అతన్ని వదిలేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఫ్లాట్‌గా ఉండే ఉప్పల్ వికెట్‌పై షమీ ప్రభావం చూపలేకపోతున్నాడు.





## నేరుగా ఓటీటీలోకి
# ఉప్పుకప్పురంబు

ఇండస్ట్రీలో కొన్ని కలయికలను అసలు ఎవరూ ఊహించలేం. అలాంటి కలయికల్లో ఒకటి సుహాస్, కీర్తి సురేష్. వీరిద్దరి కాంబోలో 'ఉప్పు కప్పురంబు' అనే సినిమా తేరకెక్కిన్న సంగతి తెలిసిందే అని. ఐవి శశి దర్శకత్వంలో ఈ సినిమాకు వసంత్ మరళీ కృష్ణ కథ అందించగా, ఎల్లనార్ ఫిల్మ్స్ ప్రై.లి బ్యానర్‌పై రాధికా లావు నిర్మిస్తున్నారు. 90ల బ్యాక్ డ్రాప్‌లో రూపొందిన ఈ సినిమాలో సెటైర్, కామెడీతో పాటూ ఓ సామాజిక సమస్య గురించి కూడా ప్రస్తావించినట్టు మేకర్స్ తెలిపారు. ఈ సినిమా ఆహ్లాదకరంగా, సెటైరికల్ గా ఉంటూనే ఆడియన్స్ ను ఎంతో ఆలోచింపచేసేదిగా ఉండనుందట.కాగా ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓటీటీ రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు మేకర్స్ .. 'ఉప్పు కప్పురంబు' సినిమా జులై 4 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కు పైగా దేశాల్లో ప్రైమ్ వీడియోలో స్పెషల్ గా ప్రీమియర్ కానున్నట్టు తెలిపారు. తెలుగులో రిలీజ్ కానున్న ఈ సినిమా తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో డబ్బింగ్ తో అందుబాటులోకి రానుంది. అయితే ఇప్పటికే టీజర్ ఆకట్టుకోగా.. తాజాగా ఈ మూవీ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. కాగా ట్రైలర్ గనుక పరిశీలిస్తే.. ఊరి స్మశానంలో ఇంకా కేవలం నలుగురికి మాత్రమో చోటు ఉంటుంది. ఊరి పెద్దగా అధికారంలోకి వచ్చిన కీర్తి సురేష్ దాని ఎలా సాల్వ్ చేసింది? అనేది స్టోరి. కాగా విలేజ్ డ్రాప్ లో పూర్తి ఎంటర్ ట్రైనింగ్ మూవీ గా వస్తున్న ఈ మూవీలో కీర్తి లుక్ మొత్తం మార్చేసింది. చాలా రోజులకు బాబుమోహాన్ మంచి కం బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సుహాస్ కూడా మంచి కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు.



# కళ్లతోనే కవ్విస్తున్న కన్నడ భామ

కన్నడ భామ రుక్మిణి వసంత్ కళ్లతోనే కుర్రకారును కవ్విస్తున్నది. మొదటి సినిమాతోనే సూపర్ హిట్ అందుకున్న ఈ వయ్యారికి ఇప్పుడు సోషల్ మీడియా భారీ ఫాలోయింగ్ వచ్చేసింది. తెలుగుతోపాటు కన్నడలోనూ ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. కన్నడలో శ్రీమురళీకి జోడిగా భఘీర చిత్రంలో నటించింది. ఈ సినిమా పర్లేదు అనిపించుకుంది.. అలాగే నిఖిల్ సరసన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో చిత్రంలో నటించింది. ప్రస్తుతం కన్నడ, తెలుగులో మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఇటీవలే తమిళంలో విజయ్ సేతుపతి జోడిగా ఏస్ అనే సినిమాలో నటించింది. ఇక ఇప్పుడు ఎన్టీఆర్ నటిస్తున్న డ్రాగన్ సినిమాలోనూ ఛాన్స్ దక్కించుకుందని టాక్. ప్రశాంత్ నీల్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా రుక్మిణి తన ఇన్ స్టాలో షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. కవ్వించే కళ్లు.. నిషా చూపులతో చంపేస్తోంది ఈ చిన్నది. ప్రస్తుతం ఈ అమ్మడు ఫోటోలు చూసి ఫిదా అవుతున్నారు ఫ్యాన్స్.



# 21న కన్నప్ప ప్రీ రిలీజ్ ఈవెంట్

## ప్రభాస్ వస్తాడా? అన్నదే ప్రశ్న

మంచు విష్ణు హీరోగా, ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'కన్నప్ప'. జూన్ 27న విడుదల కాబోతున్న ఈ భారీ చిత్రంలో పలువురు స్టార్ అందరు భాగం అవుతున్నారు. కానీ ప్రేక్షకులను థియేటర్లకు రపించేది మాత్రం ప్రభాస్ ఒక్కరే అన్నది ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తున్న మాట. ఈ విషయాన్ని విష్ణు కూడా బాగా తెలుసుకున్నారు. అందుకే సినిమా ట్రైలర్‌లో ప్రభాస్‌కి ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఇచ్చేలా ప్లాన్ చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర సుమారు అరగంట పాటు ఉండనుందని, ఇది తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచే సినిమా అవుతుందని ప్రభాస్ కూడా ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే తాజాగా ఈ మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు సంబంధించిన వార్త వైరల్ అవుతుంది. జూన్ 21న హైదరాబాద్‌లో సాయంత్రం 6 గంటలకు ఈ ప్రీ-రిలీజ్ వేడుక ఘనంగా జరగనుంది. ఇందులో నటించిన స్టార్ అందరితో పాటు మిగతా టీమ్ మొత్తం హాజరు కానుంది. కానీ ప్రభాస్ హాజరవుతాడా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఇక ప్రభాస్ కూడా హాజరైతే ఈ ఈవెంట్‌కి మరింత జోష్ వస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ఇప్పటికే మోహన్ బాబు వ్యక్తిగతంగా ఫోన్ చేసి ప్రభాస్‌ను ఆహ్వానించాడట. మరి చూదాం డార్లింగ్ వస్తారో రారో..







## 8 వసంతాలతో లక్ పరీక్షించుకోనున్న
# కేరళ కుట్టి

మలయాళ ఇండస్ట్రీ నుండి ఎంతో మంది ముద్దుగుమ్మలు టాలీవుడ్‌లో తమ లక్ పరీక్షించుకునేందుకు వస్తుంటారు. అలా వచ్చిన మరో ముద్దుగుమ్మ అనంతిక సనిల్ కుమార్. 15 ఏళ్లకే యాక్టింగ్ కెరీర్‌లోకి అడుగుపెట్టింది ఈ కేరళ కుట్టీ. బేసికల్లీ క్లాసిక్ డ్యాన్సర్. యాక్టింగ్ పై ప్యాషన్‌తో నటనవైపు అడుగులేసిన అనంతిక రాజమండ్రి రోజ్ మిల్క్ చిత్రంతో టాలీవుడ్ తెరంగేట్రం చేసింది. మ్యాడ్‌లో నార్నే నితిన్‌కు జోడీగా నటించి బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. కానీ ఆ ఆనందాన్ని మిగల్చేదు తమిళ ఇండస్ట్రీ. కోలీవుడ్‌లో నటించిన రెండు చిత్రాలు రైడ్, లాల్ సలామ్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడ్డాయి. దీంతో కెరీర్ డైలామాలో పడిపోతున్న టైంలో వచ్చిందే 8 వసంతాలు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న 8 వసంతాలు మరికొన్ని గంటల్లో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతోంది. పొయెటిక్, ఫీల్ గుడ్ మూవీగా తీసుకు వస్తున్న ఈ సినిమా కథ ఆమె చుట్టూనే తిరుగుతోంది. అయితే కుబేరకు పోటీగా రాబోతుంది. స్టార్ హీరోలకే థియేటర్లకు రావడం కష్టమౌతున్న ఈ టైంలో ఓ ఉమెన్ సెంట్రిక్ అండ్ లవ్ స్టోరీతో వస్తున్నసినిమా కోసం థియేటర్లకు వస్తారా అన్న డౌట్ వస్తోంది.

# పెద్ది సినిమా నుంచి మరో లుక్ విడుదల




రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పెద్ది'. ఇప్పటికే భారీ హైప్‌ను సెట్ చేసుకున్న ఈ ప్రాజెక్ట్ లో చాలామంది క్రేజీ స్టార్‌లు భాగమవుతున్నారు. వారిలో ఓటిటిలో సంచలనంగా నిలిచిన 'మిర్జాపూర్' సిరీస్ ఫేమ్.. మున్నా భయ్యా అంటేనే గుర్తుకు వచ్చే దివ్యేంద్ర శర్మ కూడా ఉన్నారు.ఈ సినిమాలో దివ్యేంద్ర శర్మ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇటీవల విడుదలైన అతడి ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందన రాబట్టింది. తాజాగా మేకర్స్ మున్నా భయ్యా పుట్టినరోజు సందర్భంగా మరో స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో దివ్యేంద్ర క్రికెట్ బాల్ పట్టుకుని మాస్ లుక్‌లో పవర్‌ఫుల్ అవతారంలో కనిపిస్తున్నాడు. కాగా అతను ఈ సినిమాలో 'రామ్ బుజ్జి' అనే పాత్రలో కనిపించనున్నారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికి ఈ పోస్టర్ సోషల్ మిడియాలో ట్రెండింగ్ అవుతుండగా ఫ్యాన్స్‌లో హైప్ పెంచేస్తోంది. ఈ భారీ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# నేడు కుబేర మూవీ విడుదల

## ఏపీలో టిక్కెట్ల పెంపునకు అనుమతి




నాగార్జున, ధనుష్, రష్మిక కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' శేఖర్ కమ్ముల దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 20న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.75 వరకూ పెంచుకునే వెసులుబాటు కల్పించింది. సినిమా విడుదలైన తేదీ నుంచి 10 రోజుల పాటు ఈ ధరలు అమల్లో ఉండనున్నాయి. మరోవైపు తెలంగాణలో మాత్రం టికెట్ ధరల విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఈ విషయమై చిత్ర బృందం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేదని సమాచారం. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో టికెట్ ధరలు యథాతథంగా ఉండనున్నాయి. ఇక 'కుబేర' మూవీ రన్‌టైమ్ అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. సెన్సార్‌బోర్డు ఈ మూవీకి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. బోర్డు సూచనల మేరకు మార్పు చేర్పులు చేసిన తర్వాత 182 నిమిషాల 38 సెకన్ల నిడివితో 'కుబేర' థియేటర్స్‌లో విడుదల కానుంది. అంటే 3 గంటల 2 నిమిషాలకు పైనే మూవీ రన్‌టైమ్ ఉండటం గమనార్హం. ఇప్పటివరకూ అగ్ర కథానాయకులు, భారీ విజువల్ ఎఫెక్ట్స్ కలిగిన చిత్రాలు మాత్రమే 3 గంటలకు పైన ఉన్నాయి.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463